www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | బుధవారం 21, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 236 | పేజీలు: 08 | వెల: 5/-




## గ్రీన్‌లాండ్ స్వాధీనం : ట్రంప్ దూకుడు

### యుద్ధ విమానం మొహరించేందుకు సిద్ధమైన అమెరికా

వాషింగ్టన్: గ్రీన్‌లాండ్ స్వాధీనం విష యంలో అమెరికా దూకుడుగా వ్యవహ రిస్తోంది. తాజాగా ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం వద్ద యుద్ధ విమానాన్ని మోహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ చేసిన ప్రకటన ఆందోళన

మిగతా 2లో..



## భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తెలంగాణతో కలిసి పనిచేస్తాం

### యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ

దావోస్: భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు.





ప్రపంచ ఆర్థిక వేదిక – 2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డితో యూఏఈ మంత్రి మంగళవారం భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు.

భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి అవకాశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇది దేశంలోనే తొలి నెట్–జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుందని

మిగతా 2లో..

## ఆ పార్టీలతో దోస్తీ ఏపీలోనే..!

- సైకిల్‌పై సవారీ తెలంగాణలో వద్దంటున్న కమలనాథులు
- జనసేనతోనూ పొత్తు వద్దే వద్దంటున్న కాషాయ పార్టీ
- ఆంధ్ర పార్టీలతో పొత్తు అనే ముద్ర పడుతుందనే భయం వల్లే
- మునిసిపల్ ఎన్నికల్లో ఒంటరిపోరుకు శ్రేణుల సమాయత్తం
- ఇకపై అన్నిఎన్నికల్లోనూ సోలోగానే వెళ్లాలనే యోచన




హైదరాబాద్,జనవరి 20 (వార్త వేదిక సూర్య):
తెలంగాణలో అధికారంలోకి రావాలని ఎప్పటి నుంచో కలలు కంటున్న బీజేపీ.. అందుకు అవసరమైన కార్యాచరణ విషయంలో మాత్రం స్పష్టమైన వైఖరితో ముందుకెళ్లలేకపోతోంది. ఒకసారి టీడీపీతో పొత్తు, ఇంకోసారి జనసేతో, మరోసారి ఒంటరిపోరు.. ఇలా రకరకాల విన్యాసాలు చేస్తోంది. అన్ని విధాలుగానూ ప్రయత్నించి చివరకు ఏ వైఖరితో వెళ్లాలో తేల్చుకోలేక సతమతమవుతోంది. వాస్తవానికి 2023 ఎన్నికల్లోనే తెలంగాణలో తాము అధికారంలోకి వస్తామని కమలనాథులు భావించారు. కానీ, ఎన్నికల ప్రక్రియ చివరి దశకు చేరేటప్పటికి వాతావరణం తమకు అనుకూలంగా లేదన్న విషయాన్ని గుర్తించారు. దీంతో 25 సీట్లయినా వస్తే కీలకం కావచ్చన్న కోణంలో 'ప్లాన్–బీ'ని సిద్ధం చేసుకున్నారు. అయితే చివరికి 8 ఎమ్మెల్యే సీట్లకే పరిమితం కావడంతో సైలెంటయిపోయారు. కానీ, పార్లమెంటు ఎన్నికలు వచ్చేటప్పటికి జాతీయ అంశాలు ప్రాధాన్యం సంతరించుకోవడంతో తెలంగాణలో బీజేపీ అనూహ్యంగా 8 ఎంపీ సీట్లు దక్కించుకున్నారు.

దీంతో ఈ సంఖ్యను చూసుకొని రాష్ట్రంలో ఇక తాము బలపడిపోతామని ఆశించారు. ఎనిమిది ఎంపీసీట్లు అంటే 56 అసెంబ్లీ స్థానాల పరిధి కావడంతో రాష్ట్రంలో మెజారిటీ ప్రాంతాల్లో తమదే ఆదిపత్యం అని భావించారు.

8 పార్లమెంటు స్థానాలు గెలిచిన తరువాత రాష్ట్ర బీజేపీ నేతలు ఊహల పల్లకిలో విహరించారు. తమకు ఒంటరిగానే బలం ఉందని, ఇకపై ఏ ఎన్నికల్లోనైనా ఒంటరిగానే బరిలోకి గెలుస్తామనే అంచనాల్లోకి వెళ్లిపోయారు. దాంతోనే ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఒంటరిగా పోటీ చేశారు. కానీ, డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయింది. దీంతో తమ బలమెంత? అన్నది ఆ పార్టీకి ఇప్పుడు అర్థమయిందన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి జూబ్లీహిల్స్ లో టీడీపీతోపాటు జనసేనకు కూడా బలం ఉంది. ఉప ఎన్నికలో ఆ పార్టీ మద్దతు తీసుకొని ఉంటే..బీజేపీ బలం పెరిగేది. కానీ, మరో రకంగా నష్టం జరిగేదన్న ఉద్దేశంతో బీజేపీ తెలంగాణ నేతలు.. టీడీపీ, జనసేనకు దూరం పాటించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. టీడీపీతో పొత్తు పెట్టుకున్నందుకు ఆ పార్టీకి ఎదురైన అనుభవమే తమకూ ఎదురవుతుందని వెనకడుగు వేశారు. టీడీపీని ఆంధ్ర పార్టీ అని పేర్కొంటూ.. ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నందుకు తమను ప్రజల్లో దోషులను చేసే ప్రయత్నం బీఆరచవతీచస్ చేస్తుందని తెలంగాణకు చెందిన కమలనాథులు భావించారు. ఇక జనసేనతో పొత్తు పెట్టుకుంటే కొత్తగా వచ్చే ప్రయోజనమేదీ ఉండదని భావించారు. 2023 ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నా 8 సీట్లకు మించి గెలవలేకపోయిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో సొంతంగా బలపడేందుకే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు.

పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసిన బీజేపీ.. చెప్పకోదగ్గ స్థాయిలో కాకపోయినా గతంలో కంటే మెరుగైన సంఖ్యలో సర్పంచ్ స్థానాలను దక్కంచుకుంది. దీంతో ఇలాగే ప్రయత్నం చేస్తే మరికొన్నేళ్లకైనా లక్ష్యాన్నిచేరుకోగలమనే ధీమా ఆ పార్టీ నేతలకు కలిగింది. ఈ కారణంగానే త్వరలోజరగనున్న మునిసిపల్ ఎన్నికల్లోనూ ఒంటరిపోరుకే కమలనాథులు మొగ్గు చూపుతున్నారు.

మిగతా 2లో..



## చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

### ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,జనవరి 20 (వార్త వేదిక సూర్య):
వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో

మిగతా 2లో..

### పాలమూరు జిల్లాలో

## వేడెక్కిన మున్సిపల్ పోరు

- రిజర్వేషన్ల ఖరారుతో రంగంలోకి ఆశావహులు
- సిఎం సొంత జిల్లా కావడంతో ప్రత్యేక దృష్టి
- అన్ని పార్టీల్లోనూ గెలుపుపై ఆశాభావం

మహబూబ్‌నగర్,జనవరి 20 (వార్త వేదిక సూర్య):
ఉమ్మడి పాలమూరు జిల్లాపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. సిఎం సొంత జిల్లా కావడంతో పాటు, ఇప్పుడు ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రేవంత్




రెడ్డి శ్రీకారం చుట్టారు. తచూ జిల్లాలో ఏదో ఒక పనిమీద పరుగులు పెడుతున్నారు. దీంతో ఈ ఉమ్మడి జిల్లా మున్సిపాలిటీలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్

మిగతా 2లో..

## రాజ్యసభలో పలు బిల్లులు పెండింగ్

### జనాభా నియంత్రణ సహా 19 బిల్లులకు దక్కని మోక్షం

న్యూఢిల్లీ,జనవరి 20 (వార్త వేదిక సూర్య):
రాజ్యసభలో 19 ప్రభుత్వ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 1992 నాటి జనాభా నియంత్రణకు సంబంధించిన బిల్లు కూడా ఉంది. రాజ్యసభ అనేది శాశ్వత సభ, ఇది ఎప్పటికీ రద్దు చేయబడదు. దాని సభ్యులలో మూడింట ఒక వంతు మంది ప్రతి రెండేళ్లకు పదవీ విరమణ చేస్తారు. లోక్‌సభలో



పెండింగ్‌లో ఉన్న బిల్లులు సభ రద్దయితే, అవి కూడా రద్దవుతాయి. రాజ్యసభలో పెం డింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడూ రద్దు కావు. రాజ్యసభ బులెటిన్ ప్రకారం.. ప్రస్తుతం 19 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో పురాతనమైనది రాజ్యాంగ (79 సవరణ) బిల్లు–1992. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబ నియమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిం చాలని, ప్రాథమిక విధుల్లో చిన్న కుటుంబ నియమాన్ని




## మేడారం జాతరకు 4 వేల బస్సులు

- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ఏర్పాట్లు
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

హైదరాబాద్,జనవరి 20 (వార్త వేదిక సూర్య):
మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ సమర్థవంతంగా బస్సుల ఆపరేషన్లు నిర్వహిం చాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. సెక్రటేరియట్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మేడారం జాతర సందర్భంగా 3,491 బస్సులు నడిపి 16.82 లక్షల మందిని తరలించినట్లు పేర్కొన్న మంత్రి, ఈసారి సుమారు 20 లక్షల మంది ప్రయాణిస్తారన్న అంచనాతో 4,000 బస్సులు నడపనున్నట్లు తెలిపారు. వరంగల్, హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్ మార్గాల్లో రద్దీ అధికంగా ఉండనున్నందున అవసరానికి తగినన్ని అదనపు బస్సులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మేడారంలో ఏర్పాటు చేసే తాత్కాలిక బస్‌స్టేషన్‌లో జిల్లాల వారీగా బస్సుల వివరాలు డిస్ప్లే అయ్యేలా చర్యలు తీసుకోవా లని, క్యూలైన్ల నిర్వహణలో పోలీసులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే మేడారం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా శాశ్వత ఆర్టీసీ సముదాయ భవన నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.

### బస్సులు, ఉద్యోగుల సంఖ్య పెంచే దిశగా కార్యాచరణ

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో మేడారం వచ్చే భక్తులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించేలా హోర్డిం గులు, బస్‌స్టేషన్లు, బస్సుల్లో టీవీల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీలో పెండింగ్ పనులు, బస్‌స్టేషన్ అభివృద్ధి


మిగతా 2లో..

## డైవర్షన్ పాలిటిక్స్‌తో నిజాలు దాచలేరు

- సిట్ విచారణకు ముందు మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి 20(వార్త వేదిక సూర్య):
సిట్ విచారణకు బయల్దేరేముందు కోకాపేటలోని తన నివాసం వద్ద మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి ఆరోపణల నుంచి తప్పించుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది వ్యవహారాన్ని ఉదయం బయటపెడితే, సాయంత్రానికి తనకు నోటీసులు పంపారని అన్నారు. తాను సిద్ధిపేటలో ఉంటే రాత్రి ఇంటి వద్ద సిబ్బందికి నోటీసులు ఇచ్చి వెళ్లారని పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా రాత్రే సిద్ధిపేట నుంచి వచ్చి నేడు సిట్ విచారణకు హాజరవుతున్నట్లు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు తాము భయపడబోమని, నిన్న బొగ్గు స్కాం బయటపెడితే ఒక్క మంత్రి గానీ, కాంగ్రెస్ నాయకుడు గానీ స్పందించలేదని ఎద్దేవా చేశారు. దండుపాళ్యం ముఠా తరహాలో వాటాలు పంచుకోవడంలో కాంగ్రెస్ నేతలు ఎలా తన్నుకుంటున్నారో ప్రజల ముందుకు తెచ్చామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ముందు అవినీతి బండారం బయటపడితే నష్టం జరుగుతుందనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్నామని, తాము కేసీఆర్ తయారు చేసిన సైనికులమని అన్నారు.

ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి మహిళలకు మహాలక్ష్మి పథకం ఎక్కడ అవ్వాతాతలకు రూ.4 వేల



పింఛన్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించడమే తమ నేరమా అని హరీశ్ రావు నిలదీశారు. హిల్ టీపీ, పవర్ స్కాం, భూ కుంభకోణాలను తాము బయటపెట్టామని చెప్పారు. కృష్ణా, గోదావరి నీళ్లను ఏపీకి అప్పనంగా కట్టబెడుతూ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే చూస్తూ ఊరుకోకుండా ప్రశ్నించామని అన్నారు. అసెంబ్లీ లోపల, వెలుపల ప్రభుత్వాన్ని నిలదీసినందుకే కేసులు, నోటీసులు ఇస్తున్నారని విమర్శించారు.

పంచాయతీ ఎన్నికల ముందు కేటీఆర్‌పై, మున్సిపల్ ఎన్నికల ముందు తనపై నోటీసులు ఇవ్వడం పరిపాటిగా మారిందని అన్నారు. బతుకమ్మ చీరలు, వడ్డీ లేని రుణాల పేరుతో ఎన్నికల గిమ్మిక్కులు చేస్తూనే, బీఆర్ఎస్ నేతలను నోటీసులతో ఎంగేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అంచనాలు తప్పాయని, బీఆర్ఎస్ 40

మిగతా 2లో..



## ఐక్య పోరాటాలు చేద్దాం..

- కార్పొరేట్ శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీకి సవాల్ విసురుతున్నాయి
- ఫాసిస్టులు, క్యాపిటలిస్టులకు వ్యతిరేకంగా పోరాడదాం..
- తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇచ్చింది..
- కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేయాలి
- ఖమ్మంలో సిపిఐ జాతీయ సెమినార్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, జనవరి 20 (వార్త వేదిక సూర్య):
మతం అనే సెంటిమెంటు పేరుతో ప్రస్తుతం దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను తప్పుదోవ పట్టించి కార్పొరేట్, ఫాసిస్టు శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీకి ఛాలెంజ్ విసురుతున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ

మిగతా 2లో..

## ఢిల్లీకి, ఫాంహౌజ్‌కు మధ్య ఇంకా డీల్ కుదరలేదా..?

- ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ఇంకెన్నాళ్లీ డ్రామాలు
- దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్,జనవరి 20 (వార్త వేదిక సూర్య):
ఢిల్లీకి, ఫాంహౌజ్‌కు మధ్య ఇంకా డీల్ కుదరలేదా ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ఇంకెన్నాళ్లీ డ్రామాలు ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులైన

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఐక్య పోరాటాలు చేద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

శత వసంతాల సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్‌లో ప్రసంగించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చాలెంజ్ విసురుతున్న కార్పొరేట్ శక్తులను, దేశంలో ఆర్థిక సామాజిక అంశాలను తప్పుదోవ పట్టిస్తున్న ఆసక్తులను ఐక్య పోరాటాల ద్వారా అడ్డుకట్ట వేస్తూ, కలిసి ముందుకు పోదామని వామపక్ష పార్టీలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దోపిడీ వర్గాలు, దోపిడీకి గురయ్యే వర్గాల మధ్య కాకుండా దేశంలో మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వామపక్షాలు ముందుకు కదలాలి అన్నారు. వర్గ పోరాటం ద్వారానే సోషలిజం సాధ్యమని కార్ల్ మార్క్స్ చెప్పారు, కానీ భారతదేశంలో మార్క్స్ అంచనాలకు మినహాయింపుగా మిగిలింది. భారతదేశ సమాజం వర్గాలపై కాకుండా కులాలపై నిర్మితమైందని జర్మన్ ఫిలాసఫర్ మార్క్స్ వెబర్ స్పష్టంగా చెప్పారు అని సెమినార్లో డిప్యూటీ సీఎం వివరించారు.

వర్గ పోరు లేకుండా చేసి పార్లమెంట్ వ్యవస్థ ప్రశ్నార్థకమైన నేపథ్యంలో కమ్యూనిస్టుల పాత్ర ఈ దేశంలో చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఖమ్మం జిల్లా అనేక రకాల భావజాలాల వ్యాప్తికి ఆహ్వానం పలుకుతుంది, ఆతిథ్యానికి మారుపేరు ఖమ్మం అని, దేశవ్యాప్తంగా ఉన్న వామపక్ష నేతలను ఖమ్మం జిల్లాలో సమావేశం కావడానికి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నానని, అభినందిస్తున్నానని తెలిపారు. 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో ఎన్నో త్యాగాలు, ఆటుపోట్లు ఉన్నాయి. ఈ దేశానికి స్వాతంత్రం సాధించడంలో సిపిఐది ప్రముఖ స్థానం ఉందని అన్నారు. భారతదేశం 1947లో స్వాతంత్రం పొందినప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి ఒక సంవత్సరం తర్వాత స్వాతంత్రం సిద్ధమైంది. నిరంకుశ నిజాం రాజును వ్యతిరేకించి కమ్యూనిస్టులు చేసిన సాయుధ పోరాటం ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇచ్చిందని వివరించారు. భూమికోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం.. దున్నేవానిదే భూమి, గ్రంథాలయ ఉద్యమం వంటి గొప్ప పోరాటాలతో

తెలంగాణ వెలసిందని అన్నారు. ప్రధానంగా ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఏ

ఇంటి తలుపు తట్టిన ఒక పోరాట గాథ వినిపిస్తుంది అన్నారు.

కాంగ్రెస్ పాలకులు బూర్గుల రామకృష్ణారావు 1950లో కౌలు గారి చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత 1970లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టం, పేదల అభివృద్ధికి 20 సూత్రాల పథకం, బ్యాంకుల జాతీయీకరణ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి గొప్ప చట్టాలను వామపక్ష పార్టీల సహాయంతో రాష్ట్రంలో తీసుకురాగలిగింది అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. లేదంటే సగటు మనిషికి హక్కులు దక్కకుండా పోతాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓటు హక్కును నాశనం చేస్తుంది,

రాజ్యాంగంలో మార్పుల కోసం ప్రయత్నాలు చేస్తుంది. కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి ఈ దేశంలో సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు.

# పాలమూరు జిల్లాలో వేడెక్కిన మున్సిపల్ పోరు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో ఏడు మున్సిపాలిటీలు ఉండగా.. జడ్చర్ల పాలకవర్గం పదవీ కాలం ఇంకా పూర్తి కాలేదు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లోని భూత్పూర్, దేవరకద్ర, కోస్గి, మద్దూరు, మక్తల్, నారాయణపేట మున్సిపాలిటీలు, మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనున్నాయి.

ఈక్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ గెలుపు బాధ్యతలను జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు అప్పగించింది. మంత్రి దామోదరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ బాధ్యతలను అప్పగించింది. ముందుగా ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని లీడర్లతో సమావేశం కానున్నారు. వార్డులు, డివిజన్లలో పార్టీ పరిస్థితి, ప్రతిపక్షాల బలాలు, బలహీనతలపై చర్చించనున్నారు. పార్టీ నుంచి పోటీకి ఎవరు ఆసక్తి చూపుతున్నారు. ఏయే స్థానాల్లో లీడర్ల మధ్య పోటీ ఎక్కువగా ఉంది. అక్కడ ఎవరిని బరిలోకి దింపితే గెలిచే అవకాశం ఉంది. ఎవరిని నిలపాలి..ఎవరిని తప్పించాలి.. రెబల్స్ ఉంటే వారిని బుజ్జగించి.. ఇతర అవకాశాలు కల్పించేలా హైకమాండ్ నుంచి హామీలు ఇప్పించే ప్రయత్నాలు చేయనున్నారు. దీనికితోడు వార్డులు, డివిజన్ల వారీగా ఎప్పటికప్పుడు ప్రజానాడిని, అక్కడి పరిస్థితులను లీడర్లతో సమీక్షించనున్నారు. అసరమైతే రెండు, మూడు డివిజన్లకు ఒక లీడర్‌ను ఇన్ చార్జిగా నియమించే అవకాశాలు ఉన్నాయి. వార్డులు, డివిజన్లలో పర్యటిస్తూ పార్టీ క్యాండిడేట్లను గెలిపించే బాధ్యతను తీసుకోనున్నారు. ఇకపోతే పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు పలుచోట్ల సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించి, ఖర్చులను వార్డు లీడర్లు భరించారు. నడిగడ్డలో ఈసారి త్రిముఖ పోటీ నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించి మున్సిపల్ ఎన్నికలకు క్యాడర్ ను సిద్ధం చేసింది.

బీజేపీ నాయకులు కూడా ప్రతిరోజు మీటింగ్ లు పెట్టుకుంటూ కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులు ఇప్పటికే రెండుసార్లు సమావేశాలు నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయి. గద్వాలలో 37 వార్డులు, అయిజలో 20 వార్డులు, అలంపూర్ లో 10, వడ్డేపల్లిలో 10 వార్డులు ఉన్నాయి. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల వేడి మొదలు అయింది. ఇప్పటికే కొన్ని చోట్ల వివిధ పార్టీల నుంచి పోటీలో ఉండే అభ్యర్థులు వార్డులో ప్రభావం చూపే ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. కుల సంఘాలు, యూత్ లీడర్లను కలిసి తమకు మద్దతు తెలియజేయాలని కోరుతున్నారు. గెలుపే లక్ష్యంగా పోటాపోటీగా ప్రచారం చేయడంతో పాటు నజరానాలు పంపిణీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గద్వాల మున్సిపాలిటీలో మూడు పార్టీలు బలంగా ఉండడంతో ఎక్కువ స్థానాలు గెలుపొంది చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అందరూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, ఆలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీల్లో కూడా పోరు రసవత్తరంగా మారనుంది. వార్డుల్లో పోటీ చేసేందుకు ప్రతి వార్డుకు ముగ్గురిని ఎంపిక చేసి వారి పేర్లను హైకమాండ్‌కు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లోకల్‌గా ఎలాంటి ఇబ్బంది లేకుండా హైకమాండ్ ఎంపిక చేసేలా చూస్తున్నారు. వార్డుల్లో గెలిచే అభ్యర్థులకే పార్టీ టికెట్ ఇచ్చేలా వ్యూహాత్మకంగా పార్టీలు వ్యవహరిస్తున్నాయి. వార్డుల్లో ఏ వర్గానికి చెందిన ఓట్లు ఎక్కువగా ఉన్నాయనే విషయంతో పాటు ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థులను నిలబెట్టేందుకు మూడు పార్టీలు తమవంతు ప్రయత్నం చేస్తున్నాయి.

# గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)


గ్రీన్‌లాండ్ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. ట్రంప్ ఏ క్షణాన ఏ ప్రకటన చేస్తారో, ఏ చర్యలు తీసుకుంటారోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకోవాలనే అమెరికా ఆశలను ఉద్దేశిస్తూ.. ఫ్రాన్స్ బహిరంగ విమర్శలు చేసింది. అమెరికా, కెనడా సంయుక్త రక్షణ సంస్థ అయిన 'నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్' తాజాగా గ్రీన్‌లాండ్‌కు సంబంధించి తమ సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. త్వరలోనే తమ సైనిక విమానం పిటుఫిక్ స్పేస్ బేస్‌కు చేరుకుంటుందని అందులో వెల్లడించింది. ఈ ప్రాంతంలో రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన తమ దీర్ఘకాల ప్రణాళికల్లో భాగంగా ఈ మోహరింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. కెనడా, డెన్మార్క్ రాజ్యం సమన్వయంతో ఈ కార్యకలాపాలు జరగనున్నాయని, గ్రీన్‌లాండ్ ప్రభుత్వానికి దీని గురించి ముందుగానే సమాచారం అందించామని నోరాడ్ తెలిపింది. అయితే దీనిపై డెన్మార్క్ నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పందన రాలేదు. అమెరికా దుందుడుకు చర్యల నేపథ్యంలో డెన్మార్క్ పెద్ద సంఖ్యలో అదనపు బలగాలను గ్రీన్‌లాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. బలగాలు, సైనిక పరికరాలను మోసుకెళ్లిన అనేక విమానాలు సోమవారం గ్రీన్‌లాండ్‌కు చేరుకున్నాయని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎందుకు దృష్టిసారించారనే దానిపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భవిష్యత్తులో రష్యా నుంచి వచ్చే ముప్పు నుంచి కాపాడుకోవడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిపై ఫ్రాన్స్ విదేశాంగ శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేసింది. 'ఏదోఒక రోజు మంటలు చెలరేగితే.. అగ్నిమాపక సిబ్బంది రావాల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పుడే ఇంటిని తగలెట్టేయడం మంచిది. ఏదో ఒకరోజు కారుకు ప్రమాదం జరిగితే నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఇప్పుడే కారుకు యాక్సిడెంట్ చేయడం మంచిదని అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఇక, గ్రీన్‌లాండ్




సాధించుకునేందుకు అగ్రరాజ్యం చేస్తున్న ప్రయత్నాలపై ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి రోలాండ్ లెస్క్యూర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలు ఈయూ, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య, ఆర్థిక సంబంధాలను ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించారు.

# "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం అవ్వండి..

- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం
- పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి
- "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




దావోస్, (వార్త వేదిక సూర్య):

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామిక వేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు, రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు.

మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్‌లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశామన్నారు.

ఈ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, హెల్త్ కేర్ ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఐటీ, ఐటీఈఎస్, ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్స్టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు, ఇక్కడి ఎకోసిస్టం గురించి వివరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఉత్తమం ఇచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. "తెలంగాణ బ్రాండ్" మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.0, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరించామన్నారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తెలంగాణతో కలిసి పనిచేస్తాం

మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్ లో ఇప్పటికే మారుబేని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని, ఇటీవలే రిలయన్స్ గ్రూప్ వంతారాతో ఫ్యూచర్ సిటీలో కొత్త జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వెల్లడించారు.

తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ తెలిపారు. ప్రాజెక్ట్ వేగవంతమయ్యేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో తెలంగాణ తరఫున ఐటీ, పరిశ్రమల శాఖ




మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి, ఫాంహౌజ్‌కు మధ్య
# ఇంకా డీల్ కుదరలేదా..?

(మొదటి పేజీ తరువాయి)

కారకులైన ఒక్క నాయకుడినైనా అరెస్ట్ చేశారా తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారంటూ హరీష్ రావు గతంలో చెప్పారు కదా చాలా రోజులు హరీష్ రావు ఫోన్ కూడా మాట్లాడని విషయం మీకు తెలియదా కర్ర విరగదు... పాము చావదన్నట్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు. రెండేళ్లుగా సాగుతున్న విచారణలో కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేకపోయారు.

కేసీఆర్ సర్కార్ మాదిరిగానే ప్రజా సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసును వాడుకుంటున్నారు. కాంగ్రెస్ సర్కార్ తీరును చూస్తుంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికలదాకా ఫోన్ ట్యాపింగ్ కేసును సాగదీసేలా ఉన్నారు. విచారణ పేరుతో సిట్ సాగదీస్తున్న విచారణను చూసి జనం నవ్వుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలి.

# శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

**విచారణలో దూకుడు పెంచిన ఇడి**

**మూడు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు**

**తిరువనంతపురం:** శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవస్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయాలని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు, పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ఆలయ ప్రధాన పూజారి సహా ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

## డైవర్షన్ పాలిటిక్స్‌తో
# నిజాలు దాచలేరు

మొదటి పేజీ తరువాయి..

శాతం విజయాన్ని సాధించిందని గుర్తుచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో లాభం పొందాలనే ఉద్దేశంతో కేసులు, విచారణల పేరుతో రెండేళ్లుగా ఇదే డ్రామా ఆడుతున్నారని విమర్శించారు.

గతంలో తనపై ఫోన్ ట్యాపింగ్ కేసు పెడితే సుప్రీం కోర్టు చెంపచెళ్లుమనే తీర్పు ఇచ్చిందని, హైకోర్టులోనూ న్యాయం తమవైపే నిలిచిందని తెలిపారు. ఎంత డైవర్షన్ చేసినా బొగ్గు స్కాం, పవర్ స్కాం, హిల్ టీపీ స్కాంలను బయటపెడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

బొగ్గు స్కాంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాస్తున్నట్లు, కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు లేదని నిరూపించాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. నైనీ బ్లాక్ మాత్రమే కాకుండా అన్ని టెండర్లను రద్దు చేసి, దొంగలను అరెస్టు చేసి అవినీతి సొమ్ము కక్కించాలన్నారు. సింగరేణి డబ్బులతో రేవంత్ రెడ్డి షోకులు చేస్తున్నారని, ఫుట్‌బాల్ కార్యక్రమాల కోసం ప్రజాధనం వృథా చేస్తున్నారని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని, తాను తప్పు చేయలేదని, ఇది కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని హరీశ్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, అవినీతి కుంభకోణాలను బయటపెడుతామని చెప్పారు. చివరికి ప్రజలే రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

## మేడారం జాతరకు
# 4 వేల బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో రాబోయే కాలంలో పూర్తిస్థాయిలో ఈవీ బస్సులు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఛార్జింగ్ స్టేషన్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జేబీఎస్, ఎంజీబీఎస్‌ల మాదిరిగా నగరంలో మరిన్ని బస్ టెర్మినల్స్ అవసరమని, ఇందుకు సంబంధించి అధ్యయనం చేసి భూ బదలాయింపులపై జిల్లా కలెక్టర్లతో చర్చించాలని సూచించారు. పెరుగు తున్న కాలనీలకు అనుగుణంగా కొత్త రూట్లలో బస్సులు నడపడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, తెలంగాణ వ్యాప్తంగా అవసరమైన మార్గాల్లో బస్సులు ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. విజన్-2047కు అనుగుణంగా బస్సుల సంఖ్య, ఉద్యోగుల సంఖ్య పెంచే దిశగా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. సెర్ప్ ద్వారా తీసుకోవాల్సిన మిగిలిన బస్సులను త్వరగా ఆర్టీసీలోకి తీసుకురావాలని సూచించారు. పెద్దపల్లి, ఏటూరునాగారం బస్ డిపోల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని, మహాలక్ష్మీ పథకం ద్వారా లాభాల్లో ఉన్న డిపో లతో పాటు నష్టాల్లో ఉన్న డిపోల పరిస్థితిపై అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్‌ఎంలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆ పార్టీలతో దోస్తీ ఏపీలోనే..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికల్లో తాము కూడా బరిలోకి దిగుతామని జనసేన ప్రకటించగా.. ఆ పార్టీతో పొత్తు తమకు అవసరం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లోతాము ఎంతో బలంగా ఉన్నామని, మెజారిటీ మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను తామే కైవసం చేసుకుంటామని అన్నారు. ఇప్పుడేకాదు.. ఇకపై జరగనున్న ఏ ఎన్నికల్లోనూ తాము ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని ప్రకటించారు. టీడీపీ, జనసేనతో పొత్తు ఏపీకి మాత్రమే పరిమితమని కుండబద్దలు కొట్టారు. ఇదే విషయాన్నిపార్టీ జాతీయ నాయకత్వానికి కూడా చెబుతామన్నారు. బీజేపీ కోణంలో ఇది సరైన విధానమే అయినప్పటికీ.. ప్రస్తుతం తెలంగాణలో నెలకొన్న రాజకీయ వాతావరణంలో ఆ పార్టీకి ఇంతకన్నా మించి బలపడే అవకాశాలు ఉంటాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## రాజ్యసభలో పలు
# బిల్లులు పెండింగ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించడం, స్వీకరించడం చేర్చాలని ప్రభుత్వ విధాన నిర్దేశక సూత్రాలను సవరించాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే ఎంపి లేదా ఎమ్మెల్యేను అనర్హులుగా ప్రకటించాలని కూడా ఇది ప్రతిపాదించింది. పెండింగ్ బిల్లుల్లో ఢిల్లీ అద్దె (సవరణ) బిల్లు-1997 కూడా ఉంది. ఇది అదది నియంత్రణ చట్టాలను ఆధునీకరించడానికి ఉద్దేశించిన ఢిల్లీ అదె చట్టం-1995ను సవరించడానికి ఉద్దేశించబడింది. కానీ అద్దెదారులు, భూస్వామి సమూహాల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొంది. ప్రభుత్వం సీడ్ బిల్లు-2025 తీసుకు రావడానికి ప్రయత్నిస్తుండగా, పెండింగ్ బిల్లుల్లో సీడ్స్ బిల్లు-2004 ఉంది. ఇది అమ్మకం, దిగుమతి, ఎగుమతి కోసం విత్తనాల నాణ్యతను నియంత్రించడం, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన అంతర్రాష్ట్ర వలస కార్మికుల (ఉపాధి నియంత్రణ, సేవా పరిస్థితుల) సవరణ బిల్లు-2011 కూడా పెండింగ్‌లో ఉంది.

యుపిఎ-2లో ప్రవేశపెట్టిన ఇతర పెండింగ్ బిల్లుల్లో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంబంధిత చట్టాలు (సవరణ) బిల్లు-2013, ఉపాధి మార్పిడి సవరణ బిల్లు-2013, పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్ వ్యవస్థీకరణ (మూడో) బిల్లు-2013 ఉన్నాయి.

ఎన్‌డిఎ పాలనలో ప్రవేశపెట్టిన పెండింగ్ బిల్లుల్లో అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాంలలో స్వయం ప్రతిపత్తి మండళ్ల ఆర్థిక, కార్యనిర్వాహక అధికారాలను పెంచడంతో ఈశాన్య ప్రాంతంలో గిరిజన స్వయం ప్రతిపత్తిని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన బిల్లు. ప్రవాస భారతీయుల వివా హ నమోదు బిల్లు-2019 వంటి బిల్లులు ఉన్నాయి. తాజాగా ది పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ బిల్లు-2020 పెండింగ్‌లో ఉంది.

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది.

కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహన దారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## వెల్లంకి గ్రామాన్ని సందర్శించిన ఐఏఎస్ అధికారి

**రామన్నపేట, జనవరి 20(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంను సందర్శించిన శ్రీ ఆదిత్య ప్రకాష్ IAS పంచాయతీ రాజ్ శాఖ అడిషనల్ సెక్రటరీ (బీహార్ రాష్ట్రము). వెల్లంకి గ్రామ పంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, నర్సరీ తదితర పనులను పరిశీలించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పనులు సంతృప్తికరంగా ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జాన్ వెస్లీ డిప్యూటీ కమీషనర్, శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి,శ్రీ సురేష్ అడిషనల్ జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి, రావుఫ్ అలీ మండల పంచాయతీ అధికారి, ఇడం రాధ సర్పంచ్, సందీప్ రెడ్డి ఖవ జూతీ, వెంకన్న ఖజూశీ, ప్రవీణ్ వషి, మోహన్ పంచాయతీ కార్యదర్శి, సుచరిత్ ఖ, వార్డ్ మెంబర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు పునాదిగా నిలుస్తాయి

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి**

**యాదగిరిగుట్ట, జనవరి 20(వార్త వేదిక సూర్య):** అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషణ , విద్యకు పునాదిగా నిలుస్తాయని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి అన్నారు.మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో



సైదాపురం 1, సైదాపురం 2 అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎాణఖీ, ఐవీఖీ నిధులతో ఒక్కొక్క కేంద్రానికి 15 లక్షల చొప్పున భవనాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ నూతన భవనాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్దే లక్ష్యంగా భవనాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన నూతన భవనంలో మంత్రి చిన్నారులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, శ్రీమతి రావుల ప్రశాంతి ఇతర ప్రజాప్రతినిధులు,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముచర్ల సత్యనారాయణ జయంతి సభను విజయవంతం చెయ్యండి

**- జక్కల మత్స్యగిరి**

**వలిగొండ: జనవరి 20 (వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ తొలి కోడి తెలంగాణ ఉద్యమ బొడ్రాయి ధిక్కార స్వరం ప్రజాకవి వాగ్గేయకారుడు ముచర్ల సత్యనారాయణ గారి జయంతి సభ తెలంగాణ క్రాంతిదళ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో తేదీ 21 జనవరి 2026 బుధవారం మధ్యాహ్నం 1 గంటలకు నిర్వహించే సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ క్రాంతి దళ్ జిల్లా నాయకులు జక్కల మత్స్యగిరి అన్నారు. మంగళవారం వలిగొండ అంబేద్కర్ చౌరస్తా లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కల మత్స్యగిరి మాట్లాడుతూ తెలంగాణ వాదం పుట్టింది ముచర్ల సత్యనారాయణ గారి ఇంటి నుండే అని మరియు తెలంగాణ ను ఆంధ్రాలో కలిపితే జరగబోయే నష్టాన్ని ముందే ఊహించి పాటల మరియు కవిత్వాల రూపంలో హెచ్చరించిన మేధావి ముచర్ల సత్యనారాయణ, ఆయన ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమ సృష్టి కర్త నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమం సమర్థవంతంగా నడిపిన




ధైర్యశాలి, తొలి మలి దశల ఉద్యమాలలో ప్రజలను తన పాటల రూపంలో చైతన్యం చేసిన ఇట్టి గొప్ప వ్యక్తి దినము ను ప్రభుత్వం ధిక్కార దినం గా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ సంఘం నాయకులు డేగల పాండరీ యాదవ్, బండ నరేష్ యాదవ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు జినుకల కృష్ణ యాదవ్, బెల్లి నర్సింహ, రాచకొండ రమేష్, జక్కల మత్స్యగిరి, ఏర్పుల గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మాటూరులో 33/11 కే వి విద్యుత్ ఉప కేంద్రానికి భూమి పూజ

### అంచలంచేలుగా ప్రతి ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం

### రోడ్లు భవనాలు సినిమాటోగ్రపి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**మోటకొండూర్/వార్త వేధిక సూర్య:**

గ్రామీణ ప్రాంతాలలో రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అంచలంచలుగా ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తుందని రోడ్లు భవనాలు సినిమా ప్రోగ్రాం శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూర్ మండలంలోని మాటూర్ లో నూతనంగా నిర్మించనున్న 33/11 కే వి విద్యుత్ ఉప కేంద్రాన్ని రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ సురేష్, సి ఈ బాలస్వామి, డి ఈ వెంకటేశ్వర్లుతో కలసి నూతన విద్యుత్ ఉప కేంద్రానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం చాలా వెనుకబడి ఉందని బీర్ల ఐలయ్య చొరవతో ఎంపీడీవో ఎమ్మార్వో పోలీస్ స్టేషన్ భవనాలకు శంకుస్థాపన చేసినట్లు మండల కేంద్రానికి అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గానికి మల్లన్న సాగ 600 కోట్లు 600 కోట్ల నిధులతో గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

రాబోయే మున్సిపల్, ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించా లని కోరారు.ప్రభుత్వ బీర్లఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో మోటకొండూరు మండలంను అభివృద్ధి పరిచే బాధ్యత నాదని, మాటూర్ ను దత్తత తీసుకొని అన్ని వసతులు కల్పిస్తానని తెలిపారు. గత పాలకులు మోటకొండూరు మండలాన్ని గాలికి వదిలేసారని తెలిపారు. మాటలు గ్రామస్తుల కోరిక మేరకు పాఠశాల ప్రధాని గోడను మాటూరు నుండి పెద్దబాయి రాయికుంటపల్లి మీదుగా మోటకొండూర్ వరకు బీటి రోడ్డు నిర్మాణం పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తనకు తెలియజేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సర్పంచులకు హితువు పలికారు. ఈ కార్య క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, విద్యుత్తు డి ఈ వెంకటేశ్వర్లు,సూపరింటెండెంట్ కే సురేష్, కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి,ఆలేరు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఐనాల చైతన్య మహెందర్ రెడ్డి, నూనెముంతల విమల వెంకటేశ్వర్లు,డైరెక్టర్ ఇల్లందుల మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, మాటూరు సర్పంచ్ జన్నే సిద్ధులు, మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్, ఎంపీడీవో ఇందిర, తాసిల్దార్ నాగదివ్య,ఎ ఈ సుజన్ కుమార్,నాయకులు పారునంది బాస్కర్, బుగ్గ కొంరయ్య, పెద్దబావి సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు, ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ బుడిగే బాలరాజు గౌడ్,బుగ్గ మహేష్,జూకంటి మదు,వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు అండ ఐద్వా జెండా

**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :**

మహిళల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ మహిళలకు అండగా ఉంటూ ముందుండి పోరాడుతుంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అని మండల అధ్యక్ష, కార్యదర్శులు రాసాల నిర్మల, కొండమడుగు నాగమణి తెలియజేసినారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా హైదరాబాదులో జరుగుతున్న బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ నాటు వేస్తున్న వ్యవసాయ కూలీ మహిళల దగ్గర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల, నాగమణి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కోసం, విద్య కూడా మహిళలకు అందించాలని, బాల్య వివాహాలు నిషేధించాలని, పురుషులతో పాటు స్త్రీలకు ఆస్తి హక్కు ఉండాలని, వరకట్నం వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, గృహహింస నిరోధక చట్టం ఉండాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, మహిళా కమిషన్లు ఏర్పాటు చేయాలని పోరాడి విజయము సాధించింది ఐద్వా అని వారు తెలిపారు. మహిళల సమస్యలే సంఘం సమస్యలుగా భావించి వారి తరఫున నిరంతరం పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలు హైదరాబాద్ పట్టణంలో మొదటిసారిగా ఈనెల 25 నుంచి 28 వరకు జరుగుతున్న సందర్భంగా ప్రారంభం రోజైన 25వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని



నిర్మల, నాగమణి కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు అనంపట్ల బాలమణి, గ్రామానికి సంబంధించిన మహిళలు రాసాల ధనమ్మ, రాసాల మమత, కోయగూరి హంసమ్మ, చిక్కుల పుష్పమ్మ, చిక్కుల భారతమ్మ, కావిడి లక్ష్మి, కావిడి భారతమ్మ, గంగ బోయిన భాగ్యమ్మ, మచ్చ ఈశ్వరమ్మ, బోదాసు సత్తమ్మ, ఎనబోయిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### ఎరువులు లేకుండా ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

### జిల్లా వ్యవసాయ శాఖ డి ఏ ఓ వెంకటరమణారెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 20 వార్త వేదిక సూర్య**

ఎరువులు లేకుండా ఆహార ఉత్పత్తులను ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి రైతన్నలు కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ డీఈవో వెంకటరమణారెడ్డి కోరారు. మిత్ర ఫౌండేషన్ ఎన్జీవో ఆర్గనైజేషన్ అధ్యక్షులు రామ చంద్రయ్య ఆధ్వర్యంలో మంగళవారం నాడు జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పథకం ద్వారా సిఆర్పి కృషి, సఖిలకు చెందిన రైతులకు ఏర్పాటుచేసిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని డి ఏ ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన




రహిత పర్యావరణ అనుకూల సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం అని వివరించారు.

రైతులు సావు ఖర్చును తగ్గించి ఆదాయాన్ని పెంచడం, నేల సారాన్ని మెరుగుపరచడం. సాంప్రదాయ వ్యవసాయ జ్ఞానం ఆధారంగా, సింథటిక్ రసాయనాలు ఎరువులు లేకుండా ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

పురుగుమందులు, రసాయన ఎరువులు, వాడకుండా ప్రకృతి సహజ పద్ధతుల్లో పంటలు పండించి రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు బి వెంకటేశ్వరరావు, శ్రీమతి శాంతి నిర్మల, ఎస్ శ్రీనివాస్, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ సందీప్, తెలంగాణ టీ అబ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీమతి కె ఇందిరా రెడ్డి, సాంకేతిక విభాగం వ్యవసాయ అధికారి

# పరిసరాల పరిశుభ్రతలో మునిపంపుల ప్రజలు భాగస్వామ్యం కావాలి

### -సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం

**రామన్నపేట,జనవరి 20 వార్త వేదిక సూర్య**

పరిసరాల పరిశుభ్రత లో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పరిసర ప్రాంతాలను కలుషితం కాకుండా చూసుకోవాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. గ్రామంలో ఒకటవ వార్డులో అపరిశ్రుతంగా పేరుకుపోయిన కంప చెట్లని, పిచ్చి మొక్కలని తొలగించి మూసుకుపోయిన రహదారులను జెసిబి తో శుభ్రం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ లో వేయాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన పెంట దిబ్బలను, పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని. ప్రధాన వీధుల్లోపరిసరాల శుభ్రతకు




గ్రామపంచాయతీ బాధ్యతగా పనిచేస్తుందని గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని గెలుపునిచ్చారు. పరిసరాల పరిశు భ్రతలో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం అయినప్పుడే ఆరోగ్యకరమైన గ్రామంగా విలసిల్లుతుందని అన్నారు. గత పది రోజులుగా మూసుకుపోయిన ప్రధాన వీధులను శుభ్రం చేస్తూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్నందుకు గ్రామ సర్పంచి వెంకటేశం కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు యాదాసు మంగమ్మనర్సింహా, యాదాసు లక్ష్మణ్, గ్రామ ప్రజలు ఎండీ మైనొద్దీన్,కూనూరు లింగస్వామి,సప్పిడి భగవంత రెడ్డి, నోముల నర్సిరెడ్డి,ఎండీ బద్రోద్దీన్,శానగొండ శ్రీధర్,ఉయ్యాల స్టాలిన్,గ్రామ పంచాయతి సిబ్బంది బూడిద మారయ్య, కనుకుంట్ల భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించాలంటే ప్రాక్టికల్ పరీక్షల హాజరు ఉత్తీర్ణత తప్పనిసరి....

**మోత్కూరు, జనవరి 20 ( వార్త వేదిక సూర్య):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అనుబంధంగా నిర్వహించే ప్రాక్టికల్స్ పర్యావరణ పరీక్షలల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే ఇంటర్మీడియట్ పూర్తి చేసినట్లు,బోర్డు సర్టిఫికెట్ అందజేస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి ప్రభజస్టిన్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న ప్రథమ సంవత్సరం , 22న ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పాఠ్యాంశాలకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా 24న నిర్వహించ పర్యావరణం పరీక్షకు ఫీజు చెల్లించిన విద్యార్థులు తప్పనిసరిగా హాజరై ఆయా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పరీక్షలకు విద్యార్థులను సన్నధం చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 23న నిర్వహించే మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోరారు.








# రైతులను మోసం చేస్తూ అక్రమ వెంచర్ ఏర్పాటు

### ప్లాట్లు కొని మోసపోవద్దని గద్దగూటి పెద్ద ఎల్లయ్య కుటుంబ సభ్యుల హెచ్చరిక

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో రైతులను మోసం చేస్తూ, ప్రొటెక్టెడ్ టెనెన్సీ పి టి భూములపై అక్రమంగా వెంచర్ నిర్మాణం జరుగుతోందని రైతులు గద్దగూటి కుటుంబ సభ్యులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

ఈ అక్రమ వెంచర్?లో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని వారు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. పీటీ హక్కులు ఇంకా చట్టపరంగా పరిష్కారం కాని భూముల్లో, రైతుల అనుమతి లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేసేందుకు ప్రయత్నాలుజరుగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమ వెంచర్ను తక్షణమే నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మహేశ్వరం ఎమ్మార్వో, అలాగే ఆర్డీవో పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ ఇవ్వడం జరిగింది. కంప్లీట్ ఇచ్చి మూడు నెలలు అయినా రెవెన్యూ వివిధ శాఖల అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులకు మోసం చేస్తూ వెంచర్ పేరు మార్చి రైతులపై అక్రమంగా కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పుతున్నారు ఈ వెంచర్ లో ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి మాకు న్యాయం చేస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతోనే అక్రమ నిర్మాణాలు రైతుల ఆరోపణల ప్రకారం, రెవెన్యూ అధికారులు ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల సహకారంతోనే ఈ అక్రమ వెంచర్ నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు.

ప్రభుత్వ కాస్ర, పహాణీల రికార్డులను పక్కనపెట్టి, భూమి విస్తీర్ణం పెరిగినా సరే ఏ రికార్డులు పరిశీలించకుండా కళ్ళు మూసుకొని అనుమతులు ఇస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. సర్వే నంబర్ 377లో భూమి విస్తీర్ణం పెరిగినా చర్యలు లేవు సర్వే నంబర్ 377లో పూర్వ కాస్ర, పహాణీలా రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 19.07 గుంటలు మాత్రమే కాగా, ప్రస్తుతం అది 23.21 గుంటలుగా పెరిగినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెంచర్ అనుమతులు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

వెంచర్ పేరు మారుస్తూ అక్రమ వెంచర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం గతంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తూ, ప్రభుత్వ అధికారులు కోర్టులను తప్పుదారి పట్టించేందుకు ఈ భూమిలో కాంక్రీట్ ఇన్ఫ్రా, జెబి ఇన్ఫ్రా పేర్లతో అక్రమ నిర్మాణాలు ప్రారంభించారని, ఇప్పుడు అదే భూమిలో భువన్ ఇన్ఫ్రా అనే కొత్త పేరుతో మళ్లీ అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలకు ప్రయత్నం జరుగుతోందని రైతులు తెలిపారు. పి టి రైతుల సమస్య పరిష్కారం అయ్యాకే వెంచర్ పనులు ఇప్పటికైనా అసలైన ప్రొటెక్టెడ్ టెనెన్సీ రైతుల సమస్య పూర్తిగా పరిష్కారం అయిన తర్వాత మాత్రమే వెంచర్ పనులు ప్రారంభించాలని రైతులు స్పష్టం చేశారు. రైతుల హక్కులను కాపాడాలని, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని వారు కోరుతున్నారు.

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి, రెవెన్యూ రికార్డులు చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గద్దగూటి పెద్ద ఎల్లయ్య వారసులు మహేందర్, హరికృష్ణ, నరేష్, సరమ్మా, యాదమ్మ, మున్నమ్మ తదితరులు పాల్గొన్నారు..

# అంత్యక్రియలకు అండగా నిలిచే...

**మోత్కూరు, జనవరి 20 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సిరిపురం ఉమేష్ మంగళవారం నాడు ఆకాల మృతి చెందారు.ఆయన ఆకాల మృతి చెందడం పట్ల కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మెన్ కోక బిక్షం సంతాపం వ్యక్తం చేశారు.

మంగళవారం నాడు ఉమేష్ మృతదేహానికి బిక్షం పూలమాలలు వేసి నివాళులర్పించారు. డబ్బులు లేక అంత్యక్రియలకు ఇబ్బందులు పడుతున్న ఉమేష్ కుటుంబానికి అంత్యక్రియల ఖర్చులకు కోక బి.ఆర్.ఫౌండేషన్ పక్షాన అన్ని సహాయ సహకారాలు ఏర్పాటు చేసినట్లు బిక్షం తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఉమేష్ అంత్యక్రియలకు అండగా నిలిచిన బిక్షం"ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మేతరి కురిమేటి యాదయ్య, గ్రామస్తులు చిరుమర్తి యాదయ్య, కురిమేటి నరేందర్, సూరారం యాదయ్య, కురిమేటి నరేందర్, కురుమేటి అను, కురిమేటి సాయి, కురిమేటి సుమన్, బూడిద ప్రవీణ్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి కాదు....ఇష్టపడి చదవాలి..

### రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ లక్ష్మీ నరసింహారెడ్డి

**మోత్కూరు, జనవరి 20 (వార్త వేదిక సూర్య):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే 10/10 జీపీఏ సాధించడం పెద్ద కష్టమేమీ కాదని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు దివంగత సూరోజు రవికుమార్ జ్ఞాపకార్థం పేరిట వారి తల్లిదండ్రులైన విశ్రాంతి ఉపాధ్యాయులు ,జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు భాస్కరాచారి, యాదమ్మ లు అందించిన ఉచిత మెటీరియల్ ను ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రి భువనగిరి, మోత్కూరు మండల శాఖ సంయుక్తంగా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ళుగా పదవ తరగతి విద్యార్థులకు రవికుమార్ జ్ఞాపకార్థం పేరిట ఉచిత మెటీరియల్ ను అందించడం భాస్కరాచారి దంపతులు అభినందనీయమన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు వెళ్లకుండా సన్మార్గంలో ప్రయాణించి నప్పుడే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, రెడ్ క్రాస్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య"లు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఆయా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జి, ఎంఈఓ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు నర్సింహ్మా రెడ్డి, టి.రవి, బి.కరుణాకర్, వెంకటేశం, ఏ.భవాని, జి.వెంకటేశ్వర్లు, కే.మహేష్, ఏ.ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఉత్తమ సేవలకు గుర్తింపు...

**మోత్కూరు, జనవరి 20 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా, మండల విద్యాధికారిగా పాఠశాల విద్యాభివృద్ధి కొరకు నిరంతరం సేవలు అందించిన విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలంగాణ పాఠశాల విద్యాశాఖ అధికారుల ప్రశంసలు అందు కున్నారు. మంగళవారం ఈ మేరకు హైదరాబాద్ లోని పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ లు ఈ .నవీన్ నికోలస్ గోపాల్ రెడ్డికి ప్రశంసాపత్రం అందించడంత పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాబాట

**మోత్కూరు, జనవరి 20 (వార్త వేదిక సూర్య):** విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మోత్కూరు విద్యుత్ శాఖ ఏ.డి. బాలు నాయక్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక కాశవాడ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. 11 కేవి లైన్ మార్పుతో 6 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ఏర్పాటు అవసరమని గుర్తించారు. ఈ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఆ కాలనీవాసులకు ఏ డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ప్రభాకర్ రెడ్డి , లైన్ మెన్ జాన్ రెడ్డి, సిబ్బంది భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## అడపాల లక్ష్మీదేవమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జనవరి 20(వార్తా వేదిక సూర్య):** డిండి మండలంలోని చెరుకు పల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అడపాల మాధవ రెడ్డి తల్లి అడపాల లక్ష్మీదేవమ్మ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో అడపాల లక్ష్మీదేవమ్మ గారి భౌతిక కాయానికి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ,అడపాల లక్ష్మి దేవమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఖానాపురం గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు తాటికొండ జములయ్య మరణించిన విషయం తెలుసుకొని, వారి భౌతిక కాయానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన పసునూరి చంద్రారెడ్డికి, సిపిఎం పార్టీకి ఏలాంటి సంబంధం లేదు

**మోత్కూరు, జనవరి 20 (వార్త వేదిక సూర్య):** సి.పి. ఎం. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘించిన తన సొంత నిర్ణయాలతో పార్టీకి నష్టం కల్గించే విధంగా వ్యవహరించిన సిపిఎం మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డికి సిపిఎం పార్టీకి ఏలాంటి సంబంధం లేదని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మండలంలోని రాగిబావి గ్రామ శాఖ అభిప్రాయం కానీ, మండల సిపిఎం పార్టీ అనుమతి లేకుండా సొంత నిర్ణయంతో పార్టీ సభ్యత్వం కూడాలేని ఆయన సతీమణిని రాగిబావి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించుకొని సిపిఎం పార్టీపై అబాండాలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.చంద్రారెడ్డి ఏనాడు సీపీఎం పార్టీ, ప్రజా ఉద్యమంలో కార్యక్రమంలో పాల్గొనక పోవడంతో గత కొంత కాలంగా ఆయనను పార్టీ దూరంగా పెట్టిందని వెంకటనర్సు తెలిపారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత

**-మనోధైర్యాన్ని నింపిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి**

**ఆత్మకూరు (ఎం), జనవరి 20(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామంలో గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంజమూరి రాములు ఇటీవలే మరణించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్,వైయస్సార్ ఫౌండేషన్



అధినేత,యెర్ర సోమిరెడ్డి వారి కుటుంబాన్ని పరమర్శించి వారికి మనోధైర్యాన్ని నింపి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి,వార్డ్ మెంబర్లచవతీతీచడ్ల యకమ్మ,కావటి మల్లేష్, దుర్గం మల్లేష్,కావటి స్వామి, ఎర్ర లింగారెడ్డి, మెట్టు కృష్ణ రెడ్డి, పడకంటి వెంకటయ్య, మల్లేపల్లి శంకర్, ఎడ్లకాడి కాశి, ఇంజమూరి నాగరాజ్, భూషి మహేష్, భూషి శివ, తదితరులు పాల్గొన్నారు.

## బస్సులను పునరుద్ధరించాలని సర్పంచుల వినతి

**ఆత్మకూరు (ఎం), జనవరి 20(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మోత్కూరు నుండి పనకబండ, పుల్లాయిగూడెం,కూరెళ్ళ గ్రామాల మీదుగా హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని



కోరుతూ సర్పంచులు యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలియజేశారు. ఇట్టి విషయంపై డిపో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ స్పందించి సమ్మక్క సారక్క జాతర అనంతరం బస్సులు నడిపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పనకబండ, పుల్లయిగూడెం, కూరెళ్ళ,తుక్కపురం గ్రామాల సర్పంచులు, రేణుక, రామలింగయ్య,ముత్తమ్మ, శ్రావణి మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య, ఉప్పల మచ్చగిరి,భాషబోయిన బుగ్గయ్య, జిట్ట నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను పూర్తి చేస్తాం

**- కిచ్చనగారి లక్ష్మారెడ్డి**

**వీధి వీధినా కాంగ్రెస్ సైన్యం త్వరలో 24 అనుబంధ సంఘాలకు కమిటీలు**

**కార్యకర్తలు రాజకీయంగా ఎదగాలి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల నాయకులతో లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను త్వరలోనే పూర్తి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.

తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కో ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడారు.



గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీకి సేవ చేసిన నాయకులకు త్వరలో మండల, జిల్లా,రాష్ట్ర, నామినేటెడ్ పదవులు ఇస్తామని కిచ్చెన్నగారు చెప్పారు.

ఎస్సీ , ఎస్టి, బిసి , మైనార్టీ వర్గాలకు వచ్చే జిహెచచవతీతీచంసి / ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని... అందుకు సిద్ధం కావాలని లక్ష్మారెడ్డి,పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం నాయకులు, మార్కెట్ కమిటీలు, సర్పంచులు పాల్గొన్నారు.




## హీట్ వాటర్ మీద పడి చిన్నారికి గాయాలు



వలిగొండ: జనవరి 20 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామంలో బోదాసు మానస తండ్రి రాజు హీట్ వాటర్ మీద పడడం తో చర్మం కాలి పోయింది. చిన్నారి చర్మం 50% కాలి పోవటంతో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకుని వెళ్లినట్లు 108 సిబ్బంది ఈఎంటీ సాలయ్య, పైలెట్ సురేష్ తెలిపారు.

## గుంతల రోడ్డుకు మరమ్మతులు చేయించిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

ఆత్మకూరు (ఎం), జనవరి 20 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామంలో రోడ్డు గుంతల పడడంతో సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి చొరవతో గుంతలు పుడించడం జరిగింది. ఈ




కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, కావటి స్వామి, గ్రామ సెక్రటరీ మచ్చుంధర్,దుర్గమ్మ మల్లేష్ ,వార్డు మెంబర్ అంబోజు అంజయ్య, ఎడ్లకాడి కాశి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న పాత విద్యార్థులు

### ఆపదలో ఉన్న తోటి స్నేహితురాలికి రూ. 86 వేల ఆర్థిక సాయం

మైలర్ దేవ్ పల్లి జనవరి 20 వార్త వేదిక సూర్య): కలిసి చదువుకోవడమే కాదు.. కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుంటాం" అని నిరూపించారు మైలార్‌దేవ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000–2001 విద్యాసంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు. పాఠశాల విద్యను పూర్తి చేసుకుని 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇటీవల ఈ బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ బ్యాచ్‌లో ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసి అండగా నిలవాలని వారు తీర్మానించుకున్నారు. తమతో కలిసి చదువుకున్న ఒక స్నేహితురాలు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో, ఆపదలో ఉందని తెలుసుకున్న మిత్రులు వెంటనే స్పందించారు. బ్యాచ్ సభ్యులందరూ కలిసి స్వచ్ఛందంగా స్పందించి, మొత్తం రూ.



86,000 (ఎనభై ఆరు వేల రూపాయలు) సేకరించారు. సేకరించిన ఈ మొత్తాన్ని మంగళవారం బాధిత స్నేహితురాలికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. చిన్ననాటి స్నేహం కేవలం చదువుకే పరిమితం కాకుండా, కష్టాల్లో ఒకరికొకరు భరోసాగా నిలిచినప్పుడే ఆ బంధానికి సార్థకత చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 25 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### కార్పొరేటర్ కొంతం దీపిక

సికింద్రాబాద్ జనవరి 20(వార్త వేదిక సూర్య): మోండా మార్కెట్ డివిజన్ పరిధిలో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. మంగళవారం బోయినపల్లి సర్కిల్ ఆఫీసర్ మారేడపల్లి లోని డిసి దాకు నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి డివిజన్



పరిధిలో ఉన్న పెండింగ్ పనులపై చర్చించారు. దీనికి డిసి సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183





# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం

### .. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 20 (వార్తా వేదిక సూర్య) మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో వై.యస్.యన్ గార్డెన్స్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి వడ్డీ లేని ఋణాల చెక్కును పంపిణీ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అందులో



భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో గత రెండు సంవత్సరాల నుండి మెప్మా ద్వారా స్త్రీ శక్తి మరియు స్త్రీల యొక్క ఆర్థిక బలోపేతానికి కొరకై కృషి చేయుచూ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బాగంగా 375 మహిళా సంఘాలకు రూ.78,87,160 /-లు వడ్డీ లేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో వివిధ బ్యాంకులు మరియు స్త్రీ నిధి వారి సహకారముతో 179 సంఘాలకు రూ.15,29,00,000/-లు బ్యాంకు లింకేజీ చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేయడం జరిగింది.ఆలేరు మున్సిపాలిటీలో 176 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 1065 వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కావున మహిళా సంఘ సభ్యులు ప్రభుత్వం అందించిన లోన్లను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రాణ రక్షణకు హెల్మెట్ అత్యంత కీలకమైన సాధనం

- మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,
- నల్లగొండలో రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు

నల్లగొండ , జనవరి 20 (వార్తా వేదిక సూర్య): ప్రాణ రక్షణకు హెల్మెట్ అత్యంత కీలకమైన సాధనం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో " అరైవ్ అలైవ్ (Arrive Alive -2026)" కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, యువత, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా పరిధిలో గత సంవత్సరం నమోదైన గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 900 నుంచి 950 వరకు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, అందులో దాదాపు 360 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల్లో సుమారు 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా, వారిలో హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఎక్కువగా ఉంటుందని, హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన సాధనమని స్పష్టం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి అంశాలను ఎస్పీ వివరించారు. ఇవన్నీ నియంత్రిస్తే ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకముందే వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే కేవలం డ్రైవర్‌కే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే తాము సురక్షితంగా ఉండటమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారవుతామని అన్నారు.

పోలీసులు శిక్షించడానికి కాదు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ అవగాహనా సదస్సులో రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తక్షణ ప్రాథమిక చికిత్సలో భాగంగా డాక్టర్ ద్వారా సీపీఆర్ (CPR)పై అవగాహన కల్పించారు. ప్రమాదరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్‌బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివారెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బి సీఐ రాము, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, 2 టౌన్ ఎస్ఐ సైదులు, రూరల్ ఎస్ఐ సైదా బాబు,ఆర్టీసీ డియం డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నల్లగొండ ఎస్పీకి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫిర్యాదు

నల్లగొండ, జనవరి 20 (వార్తా వేదిక సూర్య): నల్లగొండ జిల్లా బీఆరచవతీతీచస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా ఎస్పీ ని వారి కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆరచవతీతీచస్ పార్టీలో ఆందోళన కలిగించే విధంగా, శాంతి భద్రతలకు విఘాతం కల్పించే రీతిలో, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ ని, బిఆరెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అవమానపరిచే విధంగా బిఆరచవతీతీచస్ పార్టీని బొంద పెట్టమని, పార్టీ జెండా దిమ్మెలు కూల్చివేయాలని వ్యాఖ్యానించడం పట్ల ఫిర్యాదు చేసారు. ప్రజాస్వామ్యాని కే విఘాతం కలిగించేలా వారి వ్యాఖ్యలు ఉన్నందువలన, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఎస్పీ ని కలిసిన వారిలో.. శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి, జై పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కొండూరు సత్యనారాయణ సయ్యద్ జాఫర్ జమల్ ఖాద్రి తదితరులు ఉన్నారు.



# రాజేంద్రనగర్ ఉనికిని కాపాడుకుందాం

### - ఏఐటీయూసీ నేత వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపు

మైలర్‌దేవ్ పల్లి జనవరి 20 (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ సర్కిళ్లను విభజించి పాతబస్తీ (హైదరాబాద్) కమిషనరేట్‌లో కలపడాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అరంఘర్ చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను హైదరాబాద్ కమిషనరేట్‌లో కలపడం దారుణమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబర్ 138ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ ఆదాయాన్ని ఓల్డ్ సిటీ అభివృద్ధికి మళ్లించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కీలక సమయంలో స్థానిక




ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ విదేశాలకు వెళ్లడం వల్ల నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రితో మాట్లాడి ఈ విభజనను ఆపాలని కోరారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాన్ని ఇక్కడి నుండి తరలిస్తే లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య రహిత పరిశ్రమలను ఇక్కడే కొనసాగించాలని, కార్మికుల పొట్ట కొట్టవద్దని హెచ్చరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని, పార్టీలకు అతీతంగా రాజేంద్రనగర్ ఉనికి కోసం పోరాడతామని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో కుల, కార్మిక, విద్యార్థి సంఘాలు మరియు మేధావులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, ఆనంద్, బాలరాజ్, నరసింహ, రాజు, నిరంజన్, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పాషా, బాలు, బాబు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, ఆనంద్, బాలరాజ్, నరసింహ, రాజు, నిరంజన్, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పాషా, బాలు, బాబు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.






## తొలివార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి

**చౌటుప్పల్, జనవరి20 (వార్తావేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో తొలివార్త దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటున్న మీడియా ప్రజలకు సమాచారంతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలను స్పష్టంగా తెలియజేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తొలి వార్త దినపత్రిక చౌటుప్పల్ ప్రతినిధి కూచిమల్ల భగవంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, దీప,కట్ట సాయి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**నల్లగొండ,జనవరి 20(వార్త వేదిక సూర్య):**
హాలియా అనుముల మండలం లోని బంటు వారి గూడెం గ్రామానికి చెందిన చింతకాయల కిరణ్ కుటుంబ సభ్యులకు, ఆర్.పి రోడ్ లో ఉన్న బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ సిబ్బంది ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి, రూ.50000/- చెక్కును




మేనేజర్ మాలతి, జానయ్య, నరేష్, ప్రశాంత్ అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ లో గోల్డ్ లోన్ తీసుకుంటే కేవలం 350/- రూ,, కి 50000/- రూపాయలు కవరేజ్ గల లైఫ్ ఇన్సూరెన్స్ ఉందని. కస్టమర్‌కి ఏదైనా కారణం వలన మరణం(ఆక్సిడెంట్ ప్రమాదం జరిగిన లేదా అనారోగ్యం మరణించిన) మా బజాజ్ గోల్డ్ లోన్ లో ఇన్సూరెన్స్ కవరేజ్ మొత్తం లోన్ లో కానీ నామినీకి గాని క్లెయిమ్ సెటిల్ అవుతుందని" తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**దేవరకొండ, జనవరి 20(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున కొండమల్లెపల్లి శ్రీ శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి దేవాలయం నందు వాసవి అమ్మవారి దేవాలయంలో అభిషేకం , మరియు కుంకుమ అర్చనలో వాసవి క్లబ్ కొండమల్లేపల్లి, వి ఎన్ నెలశీటి వెంకటేశ్వర్లు అధ్యక్షులు, వి




ఎన్ .మిరియాల నరేష్ కోశాధికారి, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్ ,కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ , ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గోవిందు కొండయ్య ,బండారు రాము ,మిర్యాల శ్రీనివాస్, రాచమల్ల నరసింహ, బూరుగు హరిప్రసాద్, వాసా తిరుపతయ్య, విడియాల రామయ్య, దాచేపల్లి వెంకటేశ్వర్లు,మహిళలు భారతమ్మ, నీరజ, రత్నకుమారి, స్వాతి ధనలక్ష్మి జ్యోతి శోభారాణి ,పద్మ,నర్సమ్మ మరియు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు.

## కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, జనవరి 20(వార్త వేదిక సూర్య):** పీఏ పల్లి మండల పరిధిలోని మంగళవారం రోజు సాయంత్రం 7 గంటలకు పి ఏ పల్లి మండలం బాలాజీ నగర్ తండ లో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ



జిల్లా కబడ్డీ టోర్నమెంట్ బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ రిబ్బన్ కట్ చేసి కబడ్డీనీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడి పల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి బాలాజీ నగర్ తండ సర్పంచ్ మెగావత్ హరి కిషన్ . మరియు బాలు కోటేష్. ఆర్గనైజర్ స్ మరియు గ్రామ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ ఎన్నిక

### బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు

**చౌటుప్పల్, జనవరి20 (వార్తావేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు రూరల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం బిజెపి నాయకులు స్వీట్లు వచ్చి జాతీయాదాలపై బాల సంచ కాల్చే సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత దూకుడుగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ భవనం మధుసూదన్ రెడ్డి జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గొని శంకరయ్య పోలోజు శ్రీధర్ బాబు గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేశం ఆల చిరంజీవి వనం ధనంజయ పకీరు శ్రీనివాస్ రెడ్డి బత్తుల జనార్ధన్ కడవేరు పాండు ఉప్కాగుల నాగరాజు జాల మల్లేశం చేకూరి వెంకటేశం సీనియర్ నాయకులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఐద్వా జాతీయ మహాసభలకు ఊరుకో బండి.. ఇంటికో మహిళా తరలిరావాలి : కోరె లలిత పిలుపు

**నాంపల్లి, జనవరి 20(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల ప్రారంభ రోజు 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి కోరే లలిత పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో కరపత్రల ఆవిష్కరణ చేయడం జరిగింది ఆమె మాట్లాడుతూ యువతీ యువకులు దేశ భవిష్యత్తు భరించాల్సిన బాధ్యత ఉన్నదని, వారికి సరైన మార్గదర్శనం కోసం మహిళా సంఘం వివిధ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. విద్యపై దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలు మద్యపానం వంటి చెడు అలవాట్లను విడనాడాలని యువతకు పిలుపునిచ్చారు మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక వ్యాధులే కారణమని పేర్కొంటూ, ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో గట్టి



చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, రక్షణలు లభించాయని అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్రమైన ఆందోళనకర విషయం అని వ్యాఖ్యానించారు గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇవన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమని ఆమె గుర్తుచేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం 33% మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని పేర్కొంటూ వెంటనే చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఐద్వా జాతీయ మహాసభలు జరగడం ఇదే మొదటిసారి అని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఇతర ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు 25న జరగనున్న బహిరంగ సభకు జాతీయ నాయకులు హాజరవుతారని, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మహాసభలను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత, పంచాయతీ కార్మికులు మరియమ్మ ఈరమ్మ రాములమ్మ పార్వతమ్మ నాగమణి సులోచన తదితరులు పాల్గొన్నారు

# మట్టి పోరులో నాంపల్లి సత్తా విజేతలకు బహుమతులు అందజేసిన బీజేపీ నేత డా. గంగిడి మనోహర్ రెడ్డి

### మునుగోడు నియోజకవర్గ స్థాయి కబడ్డీ విజేతగా నాంపల్లి

### ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవం

**నాంపల్లి, జనవరి 20(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుతో, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్?ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు.

### హోరాహోరీగా సాగిన ఫైనల్స్

పోటీల్లో క్రీడాకారులు అత్యంత పట్టుదలతో తలపడ్డారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో నాంపల్లి జట్టు ప్రథమ బహుమతిని గెలుచుకోగా, బోయగూడెం జట్టు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది.

ఈ ముగింపు వేడుకకు బీజేపీ రాష్ట్ర నాయకులు డా. గంగిడి మనోహర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీ గారి ప్రేరణతో దేశవ్యాప్తంగా క్రీడలకు పూర్వవైభవం




వస్తోందని, గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణకు తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, నాంపల్లి బిజెవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ , నాంపల్లి మండల బిజెపి అధ్యక్షులు దాచేపల్లి నరసింహ పానగంటి మహేష్ శ్రీకాంత్ శ్రీనివాస్ శివ లింగోటం నరేష్ కర్నాటి శ్రీహరి




నాంపల్లి సర్పంచ్ నక్క శేఖర్ , మల్లపురాజుపల్లి సర్పంచ్ మట్టిపల్లి శ్రీశైలం , పల్లె వెంకటేష్ గౌడ్, ఇరిగి వెంకటయ్య, ఉపసర్పంచ్ పానుగంటి వెంకటయ్య, పూల గిరి, నేతల శ్రీశైలం,వార్డు మెంబర్లు, క్రీడాకారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులను గ్రామస్తులు, క్రీడా అభిమానులు అభినందనలతో ముంచెత్తారు.







# 800 ఏళ్ల పురాతన గుహాలయంపై అధికారుల పెత్తనమేంది..?

### - పుప్పాలగూడ గ్రామస్థుల ఆగ్రహం

### పుప్పాలగూడ అనంతపద్మనాభ స్వామి ఆలయం వద్ద ఉద్రిక్తత - అధికారుల జోక్యంపై భక్తుల భారీ నిరసన

**మైలర్ దేవ్ పల్లి జనవరి 20 (వార్త వేదిక సూర్య):**
గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామంలో వెలసిన 800 ఏళ్ల పురాతన స్వయంభూ శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయ పరిరక్షణ విషయంలో దేవాదాయ శాఖ అధికారుల తీరుపై స్థానిక భక్తులు మరియు గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాజాగుడ హెరిటేజ్ రాక్ ఫార్మేషన్ ప్రాంతంలో ప్రకృతి సిద్ధమైన గుహాలయంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనది. ఎటువంటి హుండీ ఆదాయం లేకుండా, కేవలం స్థానికుల విరాళాలు మరియు భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు జరుగుతుండగా, దేవాదాయ శాఖ ఈఓ మాణిక్ ప్రభు, అధికారులు ఆంజనేయులు, మోహన్ రెడ్డిలు అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారని భక్తులు ఆరోపించారు. అధికారుల వైఖరిని నిరసిస్తూ ఆలయం వద్ద పెద్ద ఎత్తున గుమిగూడిన భక్తులు ధర్నా నిర్వహించారు. ఈ పురాతన క్షేత్రంలో సహజ సిద్ధమైన శిలలపై కూర్మావతారం, నరసింహావతారం, వరాహావతారం, గజేంద్రమోక్షం వంటి విష్ణు రూపాలు కొలువై ఉండటం ఇక్కడి ప్రత్యేకత. వైష్ణవ ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ నిత్య పూజలు, శుక్రవారం అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

భక్తుల నిరసనతో స్పందించిన అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అధికారులతో కలిసి ఆలయ భూములపై సర్వే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ స్థలాన్ని కాపాడేందుకు స్థానికులకు సహకరిస్తామని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ, రాజ్ కుమార్, వేణుగోపాల్, గుట్టమీది నరేందర్, కుమార్ గౌడ్, బాలరాజ్, శ్రీశైలం, చంద్రకాంత్ గౌడ్, విఘ్నేష్, రాజేష్ సింగ్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కిషన్ రెడ్డి ఎందుకు కళ్ళు మూసుకొని ఉంటున్నారు

- కిషన్ రెడ్డికి ఏమైనా సంబంధం ఉందా అనే అనుమానం
- సింగరేణిని దండుపాళ్యం ముఠా నుంచి కిషన్ రెడ్డి కాపాడాలి.
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



హైదరాబాద్: 2004 - 2023 వరకు సీనియర్ ఎమ్మెల్యే హరీష్ రావు. బొగ్గు కుంభకోణం బయట పెట్టగానే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారు.చట్టాన్ని గౌరవించే హరీష్ రావు ఈరోజు ఉదయం 11 గంటలకు సిట్ ముందు విచారణకు హాజరు అయ్యారు. సాక్షిగా మాత్రమే విచారణకు రండి అని నోటీసుల్లో పేర్కొన్నారు. సీనియర్ ఎమ్మెల్యే అయినటువంటి హరీష్ రావును ఇంతసేపు విచారణ చేయడం సరికాదు..

మానసిక స్థైర్యం దెబ్బ తీసేలా పోలీసులు వ్యవహరిస్తున్నారు.హరీష్ రావు వెంట లాయర్లు వెళ్ళితే వారికి అనుమతి లేదని అంటున్నారు. అక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులపై లాఠీ ఛార్జ్ చేస్తున్నారు..యావత్ తెలంగాణ సమాజం హరీష్ రావు వెంట ఉంది. హరీష్ రావును అంతసేపు పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము...

ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు హై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణం పై హరీష్ రావు వాస్తవాలు బయటపెట్టారు. ఎక్సెస్ గా టెండర్ వేయడం ఏంటి కొత్తగా గత టెండర్ లో లెస్ వచ్చేది , ఇప్పుడు ఎక్సెస్ వస్తుంది. సైట్ విజిట్ చేసే విధానం గతంలో లేదు. సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇప్పుడు కొత్తగా తెచ్చారు. దీనికి కారణం రేవంత్ రెడ్డి బంధువులకు బొగ్గు టెండర్ కట్టబెట్టే ప్రయత్నం.

నైనీ బ్లాక్ టెండర్ రద్దు చేస్తామని చెప్పిన బట్టి విక్రమార్క. మిగిలిన టెండర్లు ఎందుకు రద్దు చేయరని హరీష్ రావు మాట్లాడారు.అందుకే హరీష్ రావు పైన కక్ష కట్టారు. బిజెపి మౌనంగా ఉంటుంది, కిషన్ రెడ్డి ఎందుకు కళ్ళు మూసుకొని ఉంటున్నారు. కిషన్ రెడ్డికి ఏమైనా సంబంధం ఉందా అనే అనుమానం కలుగుతుంది.

మంత్రుల వాటాల పంచాయతీలో వచ్చిన తేడాల వల్లనే ఐఏఎస్ అధికారులను కించ పరుస్తున్నారు, ఇందులో జర్నలిస్టులు బలి అవుతున్నారు. హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఇంతవరకు సమా ధానం చెప్పలేదు..సింగరేణిని ముంచడానికే ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది.. సింగరేణిని దండుపాళ్యం ముఠా నుంచి కిషన్ రెడ్డి కాపాడాలి. చట్ట పరంగా పోలీసులు ఉండాల్సిన అవసరం ఉంది. పరిధి దాటితే మేము అధికారంలోకి రాగానే పోలీసుల సంగతి చూస్తాం. హరీష్ రావును వెంటనే విడుదల చేయాలి. సింగరేణి ని లూటీ చేస్తున్న దండుపాళ్యం ముఠా పై సిట్ వేసి విచారణ చేయాలి.

# బీజేపీ కార్యాలయంలో కార్యకర్తల సంబురాలు

హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా.. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సంబురాలు జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు.

"జై బీజేపీ" నినాదాలతో పార్టీ కార్యాలయం హోరెత్తింది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంబురాల్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతం రావు, వేముల అశోక్, బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రవి నాయక్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ మీడియాతో మాట్లాడుతూ..... "45 ఏళ్ల వయసులోనే నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం భారతీయ జనతా పార్టీలో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలన్నీ కుటుంబ పార్టీలే. ఇతర ప్రాంతీయ పార్టీల పరిస్థితి కూడా అదే. అక్కడ పదవులు వంశపారంపర్యంగా, సీల్డ్ కవర్‌లో నిర్ణయిస్తారని అన్నారు.

భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఒక సామాన్య కార్యకర్త కూడా



కేంద్రమంత్రిగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ అధ్యక్షుడిగా ఎదిగే అవకాశం ఉంది. బూత్ స్థాయి అధ్యక్షుడే దేశ పార్టీ అధ్యక్షుడయ్యే అవకాశం బిజెపిలోనే ఉంది. ఇది నిజమైన ప్రజాస్వామ్యమని ఆయన గుర్తుచేశారు.

నితిన్ నబీన్ నాయకత్వంలో, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారి నేతృత్వంలో బిజెపిని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పనిచేస్తామని, తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేసి, ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కి గెలుపు కానుకగా ఇవ్వడం ప్రతి బిజెపి కార్యకర్త కర్తవ్యమని డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో హరీష్‌రావుపై రాజకీయ కక్షసాధింపు

- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



హైదరాబాద్: "దుర్మార్గుడు దేశాన్ని తగలబెట్టి, ఆ బూడిద కుప్ప మీద సింహాసనాన్ని వేసుకుంటాడు" అన్న సన్ జూ సూక్తి నేడు తెలంగాణ రాజకీయాలకు అద్దం పడుతోందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. తెలంగాణలో ప్రస్తుతం కనిపిస్తున్నది ప్రజా పాలన కాదు, వికృత రాజకీయ క్రీడ అని ఆయన ధ్వజమెత్తారు.

అప్రజాస్వామిక విచారణ: నిరాధారమైన, నిలకడలేని ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని గత 7.5 గంటలుగా విచారణ ముసుగులో వేధిస్తున్న తీరు అమానుషం. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం.

ప్రశ్నిస్తే వేధింపులా: సింగరేణిలో జరుగుతున్న అవినీతిని హరీష్ రావు ప్రశ్నించినందుకే, ఈ విధంగా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆయన ఆరోపించారు.

వ్యవస్థల దుర్వినియోగం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార గర్వంతో వ్యవస్థలను తన వ్యక్తిగత కక్షల కోసం పావులుగా వాడుకుంటున్నారు. ఖాకీ డ్రెస్సును తన రాజకీయాల కోసం 'ఖాదీ'గా మార్చేశారని, చట్టం తన పని తాను చేయకుండా అధికార పార్టీ రాసిన స్క్రిప్ట్ ప్రకారం నడవడం క్షమించరాని నేరమని ఆయన విమర్శించారు.

రాజకీయ పతనం తప్పదు: ప్రజాస్వామ్యంలో ప్రశ్నను నేరంగా చిత్రీకరించడం, విమర్శించిన వారిపై సెక్షన్లతో సంకెళ్లు వేయడం దుర్మార్గం. నేడు మీరు ప్రయోగిస్తున్న ఈ 'పోలీసు అస్త్రాలు' రేపు మీ రాజకీయ పతనానికే పునాది అవుతాయని హెచ్చరించారు.

ధైర్యంగా పోరాడుతాం: అణచివేత పెరిగే కొద్దీ తిరుగుబాటు మరింత ప్రచండంగా ఉంటుంది. చీకటి రోజులు శాశ్వతం కావు, సత్యం నిప్పులాంటిదని, న్యాయమే అంతిమంగా గెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో పార్టీ శ్రేణులంతా హరీష్ రావు కి అండగా ఉంటాయని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

# ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి

- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ

దావోస్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్యమయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి వ్యక్తం చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది.

ప్రపంచ ఆర్థిక వేదిక-2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ , గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్- స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030' గురించి ప్రతినిధి బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ (ORR) , రీజినల్ రింగ్ రోడ్ (RRR) మధ్యనున్న ప్రాంతంలో పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ (PURE) తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కొత్త లైఫ్ సైన్సెస్ విధానం, ఔషధ తయారీ వ్యూహాలు కలిసి తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు పునాది వేస్తాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు, బలమైన ఐటీ-లైఫ్ సైన్సెస్-హెల్త్ కేర్ టాలెంట్ బేస్, జీనోమ్ వ్యాలీ, 300 ఎకరాలకుపైగా విస్తరించిన మెడికల్ డివైసెస్, మెడికల్




ఎలక్ట్రానిక్స్ పార్క్ ఉన్నాయని మంత్రి వివరించారు.

హైదరాబాద్ వైద్య పర్యాటకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇక్కడి ఆస్పత్రులు ఇప్పటికే క్రిటికల్ కేర్, అంబులెన్స్ సేవలు వంటి రంగాల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.


"ఇదే సరైన సమయం. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమ అవకాశమని" మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చి.. జీనోమ్ వ్యాలీని సందర్శించాలని మంత్రి ఫిలిప్స్ నాయకత్వాన్ని ఆహ్వానించారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెడ్ ట్రానిక్, ఒలంపస్, జీఈ వంటి అగ్రశ్రేణి సంస్థల ఎంబెడెడ్ ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్- స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో తెలంగాణ చేపడుతున్న ఏఐ ఆధారిత మార్పు అత్యంత ప్రశంసనీయమని అన్నారు. తమ నెదర్లాండ్స్ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సందర్శించాలని ఆయన ఈ సందర్భంగా ఆహ్వానించారు.

# సృజన్ రెడ్డి, రోహిన్ రెడ్డి అక్రమాలపై సిట్ వేసే దమ్ముందా

- ఎన్ టివి,ఎబిఎన్ అధినేత రాధాకృష్ణపై సిట్ వేసే దమ్ముందా
- దోపిడిని ప్రశ్నించినందుకే హరీష్ రావుకు నోటీసులు
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




కాగజ్ నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దోపిడీ,అరాచకాలపై ప్రశ్నించినందుకే ప్రభుత్వం మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చిందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆరచవతీతీచస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.

కాగజ్ నగర్ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, ఎన్నికలొస్తేనే ప్రభుత్వానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులకు నోటీసులివ్వాలని గుర్తొస్తుందని ఎద్దేవా చేశారు. హరీష్ రావుపై పెట్టిన కేసులు తుఫేల్ కేసులన్నారు. హరీష్ రావును ఎలాగైనా జైలుకు పంపాలని చూస్తూ,అక్రమ కేసులు బనాయించారన్నారు. సుప్రీం కోర్టు లాయర్లకు కోట్ల రూపాయలు ఇచ్చి హై కోర్టులో కేసు వేస్తే, కోర్టు కొట్టివేసిందన్నారు. తిరిగి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తే సుప్రీం కోర్టు కూడా కొట్టేసిందని తెలిపారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 20(2) ప్రకారం ఒక వ్యక్తిపై నమోదైన కేసును కోర్టు కొట్టేసిన తర్వాత, తిరిగి అదే కేసులో వ్యక్తిని విచారణ పేరుతో వేధించకూడదన్నారు. రాహుల్ గాంధీ దేశమంతా రాజ్యాంగం పట్టుకొని తిరుగుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్రంలో రాజ్యాంగానికి విరుద్ధంగా పని చేస్తున్నారన్నారు.

గోదావరి జలాలను బనకచర్ల పేరుతో ఆంధ్ర చేస్తున్న దోపిడీ అడ్డుకున్నందుకు,కృష్ణా జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి అడిగినందుకు,ఎన్ టివి ఎబిఎన్ ఛానల్స్ లో వచ్చిన కథనాల్లో మహిళా ఐఏఎస్ అధికారిని పావుగా వాడుకున్నారని బట్టబయలు చేసినందుకు, నైని కోల్ బ్లాక్ టెండర్ లో సృజన్ రెడ్డి చేసిన కుంభకోణం గురించి,5 లక్షల కోట్ల విలువైన 9 వేల ఎకరాల భూస్కాం గురించి మాట్లాడినందుకు, బొగ్గు కుంభకోణంలో కిషన్ రెడ్డికి లేఖ రాసి సిబిఐ విచారణ కోరినందుకే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. పోలీసులు ప్రభుత్వం చెప్పింది విని,చట్ట విరుద్ధంగా పనిచేయకూడదని,ప్రభుత్వాలు శాశ్వతం కాదన్నారు. రాబోయే కాలంలో ఏర్పడే ప్రభుత్వానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

హరీష్ రావు హోం మంత్రి కాదని,ఆయనకు పోలీసు శాఖతో సంబంధం లేదన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా,ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. అధికారులు తాము తీసుకునే నిర్ణయాలు పై అధికారులకు రిపోర్ట్ ఇస్తారని,రాజకీయ నాయకులకు రిపోర్ట్ చేయరన్నారు.

కేసిఆర్, కేటిఆర్,హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులు ఎనాడూ ఫోన్ ట్యాపింగ్ ను నమ్ముకొని పనిచేయలేదని, కేవలం పోరాటాలనే నమ్ముకొని రాజకీయాలు చేశారన్నారు. హరీష్ రావుపై ఎన్ని కేసులు పెట్టినా,లాఠీ చార్జీలు చేసినా,జైలుకు పంపినా భయపడలేదని, ఇపుడు పెట్టే తుఫేల్ కేసులకు కూడా భయపడరన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాగైనా కేసిఆర్ పేరు చెప్పించాలనే ప్రయత్నంలోనే విచారణ జరుపుతున్నారని, అందుకే ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు పొంది, క్యాన్సర్ వ్యాధిని పట్టించుకోకుండా దేశం కోసం సేవలు అందించిన ప్రభాకర్ రావు,ఆయన కుటుంబసభ్యులను వేధిస్తున్నారన్నారు. ఇపుడు హరీష్ రావును కూడా అందుకే నోటీసులిచ్చి విచారణ చేస్తున్నారన్నారు.


రేవంత్ రెడ్డి, కేసిఆర్‌పై ప్రతీకారంతో రగిలిపోతున్నారని,కానీ కేసిఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదికాదు,రేవంత్ రెడ్డికి సిఎం కుర్చీ వచ్చేది కాదన్నారు.కేసిఆర్ లేకుంటే రేవంత్ రెడ్డి కూర్చుంటున్న సెక్రటేరియట్ కూడా లేదన్నారు.

ఖమ్మంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ,ఆంధ్ర ప్రాంతానికి చెందిన టిడిపి పార్టీని మళ్లీ తెలంగాణకు తేవాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ రాకుండా అడ్డుకున్నది,తెలంగాణ వనరులను దోచుకున్నది,చివరికి రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు నమోదు కావడానికి కారణం కూడా టిడిపి పార్టేనని మరువద్దని హితవు పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి,పోలీసులకు దమ్ముంటే సృజన్ రెడ్డి,రోహిన్ రెడ్డి కుంభకోణాలపై సిట్ వేయాలని, ఎన్ టివి,ఎబిఎన్ అధినేత రాధాకృష్ణపై సిట్ వేయాలని, 120 మంది గురుకులాల విద్యార్థుల మరణంపై సిట్ వేయాలని,షాబాద్‌లో పేదల భూములను ఆక్రమించు కోవడంపై సిట్ వేయాలని డిమాండ్ చేశారు.

# హరీష్ రావు..సిట్ దెబ్బకు నీ చిన్న మెదడు చితికినట్లుంది

- ముందు దానికి రిపేర్ చేయించుకో
- సత్యహరిశ్చంద్రుడి కజిన్ బ్రదర్ లా కటింగ్ ఇస్తున్నాడు
- రేవంత్ రెడ్డికి వెన్నుపోటు రాజకీయాలు తెలియవు
- మారు మూల నల్లమల అడవి నుంచి వచ్చి ముఖ్యమంత్రి అయిన మగోడు: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్: సిట్ విచారణ తర్వాత హరీష్ రావు ఆగం ఆగం అవుతున్నాడు. అధికారులు అడిగిన ప్రశ్నలకు దిమ్మతిరిగి మైండ్ బ్లాంక్ అయినట్లుంది.. అందుకే తిక్క తిక్కగా మాట్లాడుతున్నాడు. కంగారు నుంచి బయటపడటానికి నోటికొచ్చింది మాట్లాడుతున్నాడు.

సిట్ అధికారులకు ప్రశ్నలకు నీళ్లు నమిలిన హరీష్ రావు, బయటకు వచ్చిన తర్వాత బడాయి కబుర్లు చెపుతున్నాడు.. సత్యహరిశ్చంద్రుడి కజిన్ బ్రదర్ లా కటింగ్ ఇస్తున్నాడు.పిరికిపందలా వెనుక ఉండి రేవంత్ రెడ్డి నోటీసులు ఇప్పిస్తున్నాడని హరీష్ రావు అంటున్నాడు..

పదేళ్ల పాటు మా రేవంత్ రెడ్డి ని, కాంగ్రెస్ నాయకులను అక్రమ కేసులు పెట్టి వేధించినప్పుడు నీ నోరుకు ఏమైంది. ట్యాపింగ్ కు నాకు ఏం సంబంధం. నేను హోం మంత్రిగా పనిచేశానా అని హరీష్ రావు అమాయకంగా అడుగుతున్నాడు. అంటే ఫోన్ ట్యాపింగ్ జరిగింది. కాని నాకు సంబంధం లేదని హరీష్ రావు చెప్పకనే చెపుతున్నాడు..

అప్పుడు హోం మంత్రిగా పనిచేసిన వాళ్ల కు ట్యాపింగ్ తో సంబంధం ఉందని అన్నట్లే కదా మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయలేదని గుండె మీద చేయి వేసుకుని మాత్రం హరీష్ రావు చెప్పలేకపోతున్నాడు. ఈ వ్యవహారం నుంచి ఏదో విధంగా తప్పించుకోవాలని హరీష్ రావు ఆరాటపడుతున్నట్లు అర్థమౌతుంది.. హరీష్ రావు.. నువ్వెంత బుకాయించినా ఉపయోగం లేదు..

ఇంటి బిడ్డ కవితే ఫోన్ ట్యాప్ అయిందని అంటోంది. మేం కక్ష సాధింపులు చేయం.. నిజంగా కక్ష సాధింపు చేస్తే మీరు ఇప్పటికే జైలుకు పోయే వాళ్లు. గతంలో మీ పార్టీ నాయకులు విచారణ అడిగితే, మా ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణలు జరిపించాం. దమ్ముంటే ఎదురుగా వచ్చి రాజకీయం చేయమని మా సీఎం కి హరీష్ రావు సవాల్ చేస్తున్నాడు.. మా రేవంత్ రెడ్డికి వెన్నుపోటు రాజకీయాలు తెలియవు.. ఎదురుగా నిలబడి కొట్లాడటమే తెలుసు..చెప్పి మరీ ఓడించడమే తెలుసు..

మామ చాటు అల్లుడు కాదు మా రేవంత్ రెడ్డి. మారు మూల నల్లమల అడవి నుంచి వచ్చి ముఖ్యమంత్రి అయిన మగోడు. హరీష్ రావు.... సిట్ దెబ్బ కు నీ చిన్న మెదడు చితికినట్లుంది..ముందు దానికి రిపేర్ చేయించుకో.

# బొగ్గు కుంభకోణం బయట పెట్టగానే హరీష్ రావుకు నోటీసులు

- కిషన్ రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలి
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రజాపాలన పేరుతో కేసులు పెడుతున్నారు..ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు.ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు..


హరీష్ రావు చెప్పిన బొగ్గు కుంభకోణం బయట పడగానే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారు..నైనీ బొగ్గు టెండర్ తో పాటుగా రేవంత్ రెడ్డి బావమరిది టెండర్ రద్దు చేయాలని హరీష్ రావు మాట్లాడడం జరిగింది.. బొగ్గు కుంభకోణం ప్రశస్తే బాధ్యత గల ప్రభుత్వం సమాధాన చెప్పాలి. చెప్పకుండా రాత్రికి రాత్రే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారు...

అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు , ఎన్నికలు వచ్చినప్పుడు ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుంది. కేసీఆర్ ను విచారణకు పిలిచినప్పుడు తెలంగాణ సమాజం బాధపడింది.. కేటీఆర్ ను అంతే ఇబ్బంది పెట్టారు.. నిన్న బొగ్గు కుంభకోణం బయట పెట్టగానే హరీష్ రావుకు నోటీసులు. హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పలేక పోయింది..

ఆడలేక మద్యల దరువు అన్నట్లు ప్రభుత్వం తీరు ఉంది. రెండేళ్ల నుంచి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కు అన్యాయం చేస్తున్నారు..ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాము..బొగ్గు కుంభకోణం బయట పెట్టాలి..ప్రభుత్వం చేసిన అవినీతి కప్పి పుచ్చుకునేందుకు ఈ డ్రామా..కిషన్ రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలి. దమ్ముంటే బిజెపి నాయకులు సిట్టింగ్ జడ్జితో బొగ్గు కుంభకోణం పై విచారణ జరిపించాలి.

# అప్పుడు, ఇప్పుడు రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్

- బొగ్గు గనుల కాంటాక్ట్ కోసం ముఖ్యమంత్రి , మంత్రులకు మధ్య పంచాయితీ
- తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు రేవంత్ రెడ్డి లేనే లేడు.
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



హైదరాబాద్: రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాజ్యాంగం అమలు అవుతుంది. పోలీస్ వ్యవస్థను అడ్డంపెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడు. తెలంగాణ ప్రజానీకం అన్ని గమనిస్తూనే ఉంది. మా పార్టీ ఉప నాయకుడు హరీష్ రావు నిన్న మీడియా సమావేశం పెట్టారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టారు .

దురుద్దేశ్యంతో మా నాయకుడు హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారు. రాష్ట్రాన్ని కాపాడాల్సిన మంత్రులు ఏ విధంగా దోచుకుంటున్నారో వివరంగా హరీష్ రావు చెప్పారు..అందుకే కుట్ర పూరితంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు ఇచ్చింది. హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పలేక పోతుంది.అక్రమ కేసులకు మేము భయపడం.. న్యాయ వ్యవస్థ పై మాకు నమ్మకం ఉంది.. ఫోన్ ట్యాపింగ్ కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది.ప్రజల దృష్టిమలచడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 37 శాతం గెలిచింది. కేసీఆర్ కు అత్యంత ఆదరణ గ్రామాల్లో ఉంది.. కుట్ర పూరితంగా హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారు..

ఫోన్ ట్యాపింగ్ కేసును సీరియల్ మాదిరి రెండేళ్లగా నడిపిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సీనియర్ IPS అధికారిని వేధించారు. ఫార్ములా ఈ కార్ రెస్‌లో అవినీతి జరిగిందని కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. అందులో ఏం లేదని తెలిసి పోయింది..

ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా హరీష్ రావు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. మాకున్న ప్రజా బలంతో మేము తప్పకుండా మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం...మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్, రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించక తప్పదు..రెండేళ్లగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అవినీతి చేస్తుంది.. బీఆర్ఎస్ ను విమర్శించే బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బొగ్గు టెండర్ అవినీతి పై విచారణ జరపండి..బొగ్గు గనుల కాంటాక్ట్ కోసం ముఖ్యమంత్రి , మంత్రులకు మధ్య పంచాయితీ నడుస్తుంది. మంత్రుల మధ్య పంచాయితీని ప్రశ్నిస్తుంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పైన కేసులు..ఖమ్మంలో రేవంత్ రెడ్డి దిగజారి మాట్లాడిండు. బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొట్టండి అని స్టేట్ మెంట్ ఇస్తున్నాడు..తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు రేవంత్ రెడ్డి లేనే లేడు.. అప్పుడు, ఇప్పుడు రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్. రేవంత్ రెడ్డికి ఉన్నటువంటి బుద్దులు రోజుకొకటి బయటపడుతున్నాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## రహస్య వివాహం వార్తలపై హీరోయిన్ డింపుల్ హయతి

# స్పందన

- దేవిడ్ అనే వ్యక్తిని డింపుల్ రహస్య వివాహం చేసుకుందని పుకార్లు
- ఇద్దరూ కలిసే ఉంటున్నారంటూ ప్రచారం
- తన పెళ్లి వార్తలన్నీ అవాస్తవమన్న డింపుల్

మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' థియేటర్లలో విడుదలై మంచి స్పందనను అందుకుంటోంది. వినోదంతో పాటు కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథనంతో తెరకెక్కిన ఈ సినిమాకు కిషోర్ తిరుమల దర్శకత్వం వహించారు. ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటించి తమ పాత్రలకు న్యాయం చేశారు. ముఖ్యంగా డింపుల్ హయతి గ్లామర్‌తో పాటు నటన పరంగా కూడా ప్రేక్షకులను అలరిస్తోంది. మరోవైపు, సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న డింపుల్ హయతి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పుకార్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఆమెకు డేవిడ్ అనే వ్యక్తితో ఇప్పటికే రహస్యంగా పెళ్లి జరిగిందని, ఇద్దరూ కలిసే ఉంటున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ ప్రచారంపై తాజాగా డింపుల్ స్వయంగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ, తనకు ఇప్పటివరకు పెళ్లే కాలేదని స్పష్టం చేసింది. తన పెళ్లి గురించి వస్తున్న వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని, వాటిలో ఎలాంటి నిజం లేదని చెప్పింది. ఇలాంటి రూమర్స్ సృష్టించవద్దని కోరింది.

## తల్లిదండ్రులు లేని ఆడపిల్లను ఇండస్ట్రీలో

# అందరూ టార్గెట్ చేస్తారు

## ఈషా రెబ్బా

- తన స్కిన్ కలర్ వల్ల ఎదురైన అవమానాలను పంచుకున్న ఈషా
- తన మోచేతులు నల్లగా ఉన్నాయని ఒక డైరెక్టర్ చెప్పాడని వెల్లడి
- అవకాశాలు రావాలంటే పార్టీలకు వెళ్లాలని కొందరు చెప్పారన్న ఈషా

అచ్చ తెలుగు హీరోయిన్ ఈషా రెబ్బా తన కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టాలను అందరితో పంచుకుంది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టి 12 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ఆమె సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది. తన స్కిన్ కలర్ వల్ల ఎదురైన అవమానాల గురించి ఇటీవల ఆమె మాట్లాడింది. 'ఓం శాంతి శాంతి' సినిమా ప్రమోషన్స్? సందర్భంగా ఈషా వెల్లడించిన విషయాలు చర్చనీయాంశంగా మారాయి. తన కెరీర్ ప్రారంభంలో ఒక ఫొటో షూట్ సమయంలో, ఒక స్టార్ డైరెక్టర్ తన శరీరాన్ని అంగుళం అంగుళం జూమ్ చేసి చూస్తూ... నీ మోచేతులు నల్లగా ఉన్నాయని, నీవు ఇంకా తెల్లగా ఉండాలని అన్నాడని... ఆ వ్యాఖ్యలు ఎంతో బాధించాయని చెప్పింది. ఆ మాటలు విన్న తర్వాత చాలా ఏడ్చానని, కొంచెం తెల్లగా పుట్టి ఉంటే బాగుండేది అనిపించిందని తెలిపింది. తన తల్లి మరణించిన 12వ రోజునే షూటింగ్ కు వెళ్లాల్సి వచ్చిందని... తల్లిదండ్రులు లేని ఆడపిల్లను ఇండస్ట్రీలో అందరూ టార్గెట్ చేస్తారని తెలిపింది. అంతేకాకుండా, సినిమాలలో అవకాశాలు రావాలంటే పార్టీలకు వెళ్లాలని, తెలుగు అమ్మాయి మాదిరి రిజర్వ్ గా ఉండకూడదని కొందరు సలహాలు ఇచ్చేవారని గుర్తు చేసుకుంది.



# కదం తొక్కిన శ్రీచరణి

## ముంబయిపై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం



మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో తెలుగు తేజం, ఢిల్లీ బౌలర్ శ్రీచరణి అద్భుత బౌలింగ్కి తోడు బ్యాటింగ్లో రోడ్రిగ్స్, లీ రాణించడంతో ముంబయి ఇండియన్స్పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం సాధించింది. దీంతో ముంబయి నిర్దేశించిన లక్ష్యాన్ని ఢిల్లీ 19 ఓవర్లలోనే ఛేదించింది. తొలిగా బ్యాటింగ్కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 154పరుగులు చేయగా.. అనంతరం ఢిల్లీ జట్టు 19 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసి గెలిచింది. ఛేదనలో ఢిల్లీ కెప్టెన్ రోడ్రిగ్స్(51నాటౌట్), లీ(46)కి తోడు షెఫాలీ(29) బ్యాటింగ్లో రాణించారు. అంతకు ముందు ముంబయి ఇండియన్స్కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు సజన(9), మాథ్యూస్(12) నిరాశపరిచారు. దీంతో ముంబయి 21 పరుగులకే 2వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ హర్మన్ప్రీత్(41), స్కీవర్ బ్రంట్(65 నాటౌట్) కలిసి 2వ వికెటకు 78పరుగులు జతచేశారు. వీరిద్దరు మినహా.. మరే బ్యాటర్ ముంబయి జట్టులో రాణించలేదు. క్యారీ(12), అమన్జోత్ కౌర్(3) స్వల్ప స్కోర్లకే పెవిలియన్కు చేరారు. సంస్కృతి గుప్తా(10నాటౌట్) క్రీజ్లో నిలిచింది. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ముంబయి బ్యాటర్ల పరుగులు రాబట్టేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. శ్రీచరణి మూడు వికెట్లకు తోడు మారిజానే కాప్, నందిని శర్మ ఒక్కో వికెట్తో రాణించారు.

**వైష్ణవి శర్మకు చోటు..**

ముంబయి ఇండియన్స్ మహిళల జట్టులో వైష్ణవి శర్మకు చోటు లభించింది. గాయపడ్డ కమిలిని స్థానంలో ఆమె చోటు దక్కించుకుంది. ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ మంగళవారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది శ్రీలంకతో జరిగిన టి20 సిరీస్తో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన వైష్ణవి శర్మ 2025లో అండర్-19 టి20 ప్రపంచకప్ గెలిచిన భారతజట్టులో సభ్యురాలు. డబ్ల్యుపిఎల్ మినీ వేలంలో వైష్ణవి శర్మను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు.

**స్కోర్లు(సంక్షిప్తంగా)**

ముంబయి : 154/5 (20 ఓవర్లలో)
(స్కీవర్ బ్రంట్ (65నాటౌట్); కౌర్(41)
శ్రీచరణి (3/33), మారిజానే కాప్ (1/8)
ఢిల్లీ : 155/3(19 ఓవర్లలో)
జెమీమా రోడ్రిగ్స్ (51నాటౌట్), లీ (46);
వైష్ణవి శర్మ (1/21)

## రికార్డులు వస్తుంటాయి..

# పోతుంటాయి..



చిరంజీవి నటించిన 'మన శంకరవరప్రసాద్? గారు' చిత్రం భారీ విజయం అందుకున్న సందర్భంగా చిరంజీవి తెలుగు ప్రేక్షకులు, అభిమానులకు కృతజ్ఞతలు చెబుతూ ఓ ఎమోషనల్? పోస్ట్? పెట్టారు. దశాబ్దాలుగా తన వెంట నిలబడిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. 'మన శంకరవరప్రసాద్? గారు' చిత్రానికి ప్రేక్షక దేవుళ్లు చూపిస్తున్న ఆదరణ, అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేను ఎప్పుడూ చెప్పేది నమ్మేది ఒక్కటే. నా జీవితం మీ ప్రేమాభి మానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈ రోజు మళ్లీ అదే నిజమని మీరు నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది, నా ప్రాణసమానమైన అభిమానులది, నా డిస్ట్రిబ్యూటర్లది, సినిమాకు ప్రాణం పెట్టి పనిచేసిన ప్రతి ఒక్కరిది. ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలబడి ఉన్నవారందరిది. వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్?, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం. ఈ బ్లాక్?బస్టర్? విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు హిట్? మెషీన్? అనిల్? రావిపూడికి, నిర్మాతలు సాహు, సుస్మితలకు, అలాగే మొత్తం టీమ్? అందరికీ, నాపై మీరందరూ చూపిన అచంచలమైన నమ్మకానికి ధన్యవాదాలు. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం. మీ అందరికీ ప్రేమతో లవ్? యూ ఆల్?. మీ చిరంజీవి' అని పేర్కొన్నారు.

## షుగర్ పేషెంట్లు

# ఏం తినాలి..?

## రోజుకో వెరైటీ తింటూ బ్లడ్ షుగర్‌ని తగ్గించుకోండి

హెల్త్ డెస్క్ (శ్రేష్ఠ భారతి) :

డయాబెటిస్ రాగానే చాలా మంది కంగారుపడిపోతారు. కానీ, ఇది నేడు కామన్ ప్రాబ్లమ్‌గా మారింది. దీనిని మనం ఎప్పటికప్పుడు కంట్రోల్ చేసుకోవడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో మంచి ఫుడ్ కూడా కీ రోల్ పోషిస్తుంది. కాబట్టి, మంచి ఫుడ్ ఐటెమ్స్ తీసుకోవాలి. కొన్ని ఇండియన్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్, ఇన్సులిన్ పనితీరుకి హెల్ప్ చేసే సహజ సమ్మేళనాలు ఉంటాయి. అలాంటి ఫుడ్స్ తింటే నేచురల్‌గానే షుగర్‌ని కంట్రోల్ చేసుకోవచ్చు. ఆ ఫుడ్స్ గురించి తెలుసుకుందాం.



**పాలకూర:**

పాలకూరలోని గుణాలు షుగర్‌ని మెరుగ్గా ఉపయోగించడానికి హెల్ప్ చేస్తుంది. దీని వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. ఇందులో లో గ్లైసెమిక్ ఇండెక్స్‌తో పాటు హై ఫైబర్, రిచ్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది మన బాడీలో షుగర్ అబ్జార్బ్‌ని మెల్లిగా జరిగేలా చేస్తుంది. దీంతో పాటు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగ్గా చేస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గిస్తుంది. గ్లూకోజ్ లెవల్స్‌ని స్టెబిలైజ్ చేసి మెటబాలిక్ హెల్త్‌ని మెరుగ్గా చేస్తుంది. అంతేకాకుండా, ఇందులోని మెగ్నీషియం, పొటాషియం, విటమిన్స్, ఆల్ఫా లిపోయిక్ యాసిడ్ అన్నీ కూడా షుగర్ ఉన్నవారికి మేలు చేస్తాయి.

**కాకరకాయ:**

కాకరకాయని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులోని పాలీపెప్టైడ్ పి, చారంటిన్ వంటి



పోషకాలన్నీ కూడా గ్లూకోజ్ లెవల్స్‌ని పెరగకుండా చేస్తుంది. ఇందులోని ఫైబర్ షుగర్ అబ్జార్బ్ అవ్వకుండా చేస్తుంది. వీటిని రెగ్యులర్‌గా మీ డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది. కాకరకాయలోని గుణాలు సహజ ఇన్సులిన్‌లా పనిచేసి అధిక షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తాయి.

**బుడంకాయలు :**


బుడంకాయలు చూడ్డానికి కాస్తా దొండకాయల్లా కనిపించే ఇవి కూడా భోజనం తర్వాత పెరిగే షుగర్ లెవల్స్‌ని చాలా వరకూ కంట్రోల్ చేస్తాయి. ఇన్సులిన్ మెరుగ్గా పనిచేయడానికి హెల్ప్ చేస్తాయి. కాబట్టి, వీటిని తీసుకోవచ్చు.

**మెంతికూర:**

మెంతి కూర కూడా ఆకుకూరలో మంచి కూర. దీనిని తీసుకోవడం వల్ల చక్కెర శోషణ నెమ్మదింపజేస్తుంది. ముఖ్యంగా, భోజనం తర్వాత చక్కెర స్థాయిలు సడెన్‌గా పెరగవు. వీటిని మీరు ఏంచక్కా కూరలా, పప్పులో, సలాడ్స్‌లో ఇలా ఎలా అయినా తీసుకోవచ్చు. ఎలా తీసుకున్నప్పటికీ చాలా వరకూ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఆరోగ్యానికి కూడా మంచిది

**బీరకాయ :**

బీరకాయల్లో ఎక్కువగా నీటి శాతం ఉంటుంది. వీటిని తినగానే రక్తంలో చక్కెరని కంట్రోల్ అవుతుంది. ఇన్సులిన్ విడుదలకి హెల్ప్ అవుతుంది. కాబట్టి, బీరకాయల్ని కూడా మీరు కూరలు, పచ్చళ్ళు, పప్పులు ఇలా ఎలా అయినా తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల చాలా వరకూ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి.






# శ్రేయాస్ అయ్యర్‌కు షాక్

## కివీస్ తో తొలి టీ20 మ్యాచ్‌లో ఆడనున్న ఇషాన్ కిషన్

- నంబర్-3 స్థానంలో బ్యాటింగ్
- రెండేళ్ల నిరీక్షణకు ముగింపు

టీమిండియాకు దాదాపు రెండేళ్లుగా దూరంగా ఉన్న ఇషాన్ కిషన్ నిరీక్షణకు ముగింపు పడింది. న్యూజిలాండ్తో జరిగే ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్తో పాటు టీ20 వరల్డ్కప్ జట్టులో చోటు దక్కించుకున్న ఇషాన్.. నాగ్పూర్లో బుధవారం జరిగే తొలి టీ20 మ్యాచ్లో ప్లేయింగ్ ఎలెవన్లో ఆడటం ఖాయమైంది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్వయంగా ఈ విషయాన్ని ప్రీ మ్యాచ్ ప్రెస్మీట్లో ధృవీకరించారు. ఇషాన్ కిషన్ నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని చెప్పాడు. దాంతో స్టార్ ప్లేయర్ శ్రేయాస్ అయ్యర్కు షాక్ తగిలింది. వాస్తవానికి తెలుగు ఆటగాడు తిలక్ వర్మ అందుబాటులో ఉంటే.. ఇషాన్ కిషన్కు అవకాశం వచ్చేది కాదు. అబ్డొమినల్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్న తిలక్.. తొలి మూడు టీ20లకు దూరమయ్యాడు. ప్రస్తుతం అతడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో కోలుకుంటున్నప్పటికీ.. చివరి రెండు మ్యాచ్లకు ఫిట్నెస్ సాధిస్తాడా? లేదా? అన్నది చూడాలి. ఈ నేపథ్యంలో టీమ్ మేనేజ్మెంట్ కిషన్ను నంబర్-3లో ఆడించాలని నిర్ణయించింది. నంబర్--3 స్థానం కోసం శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ రూపంలో రెండు ఆప్షన్లు ఉన్నప్పటికీ.. ప్రస్తుతం వరల్డ్కప్ జట్టులో ఉన్న ఇషాన్కే ప్రాధాన్యం ఇచ్చినట్లు సూర్యకుమార్ చెప్పాడు. నంబర్-4 లేదా 5 స్థానాల పరిస్థితి వేరేలా ఉండేదని, తిలక్ లేని నేపథ్యంలో ఇషాన్నే బెస్ట్ ఆప్షన్ అని పేర్కొన్నాడు. ఇషాన్ కిషన్ రెండేళ్ల తర్వాత టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడుతున్నాడు. చివరిసారిగా నవంబర్ 2023లో ఆస్ట్రేలియాపై టీ20 ఆడాడు. గతంలో టీమ్ మేనేజ్మెంట్తో జరిగిన కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా ఇషాన్ను సెంట్రల్ కాంట్రాక్టుల జాబితా నుంచి తప్పించారు. చైర్మన్ అజిత్ అగార్కర్, అప్పటి హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్తో జరిగిన పరిణామాలే దీనికి కారణమని అప్పట్లో పెద్ద చర్చ జరిగింది. అయితే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ అద్భుత ప్రదర్శనతో జట్టులో తిరిగి స్థానం సంపాదించాడు. జార్ఖండ్ తరపున ఆడిన ఇషాన్ 10 మ్యాచ్లో 197.33 స్ట్రైక్రేట్తో 517 పరుగులు చేశాడు. ఇషాన్కు ఈ సిరీస్ కీలకంగా మారనుంది. నంబర్--3లో వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే.. మళ్లీ టీమిండియాలో స్థిరమైన స్థానం దక్కే అవకాశం ఉంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**